# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

A Literary Magazine fro
The Telugu Fine Arts Society Inc.

తెలుగు కళా సమితి వారి
సారస్వత మాస పత్రిక



Visit TFAS Home Page http://www.tfas.net ✿ June 2002 - July 2002

PRSRT STD
US Postage PAID

Change Service Requested

# ABSON IMPORTS, INC.

1628 Oak Tree Road, Suite #4
Edison, NJ 08820 (opp. Burger King)
**TEL: (732) 205-1515; FAX: (732) 205-1516**

email: absil@aol.com

On other days by appointment only

నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన
మా షోరూమును సందర్శించండి
మీ సలహాలు మాకు అత్యంత ప్రీతికరం

We carry Freshwater Pearls, Coral, Goldstone, Jade & Semi-Precious Beads, Readymade Semi-Precious Stone Necklaces ... and much, much more! You are invited to come and visit our new showroom and

**TAKE ADVANTAGE OF OUR GOOD QUALITY & PRICES**

*On Other Days By Appointment Only*





1096/997

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**

(A tax exempt and not for profit corporation)

6, Lake Shore Drive, Parsippany, NJ 07054

# తెలుగు జ్యోతి

సంపుటి : 19 సంచిక : 3

జూన్ - జూలై 2002



**Board of Trustees 2002 & 2003**

**President**
**Satyaveni Rao**
6, Lake Shore Drive,
Parsippany, 07054
(973) 335-7671
president@tfas.net

**Vice-President & Cultural Events**
**Uppala Anantha Sudhaker**
(732) 906-9460
vicepresident@tfas.net

**Secretary**
**Kalasapudi Srinivasa Rao**
76-22, 265th St.
New Hyde Park, NY 11040
(718) 347-9070
secretary@tfas.net

**Treasurer**
**Kasinadhuni Radha**
6, David Street
Dover, NJ 07801
(973) 366-2177
treasurer@tfas.net

**Membership Services**
**Pingali Subba Rao**
(973) 635-2467
membership@tfas.net

**Youth & Community Affairs**
**Kovvali Gopala Krishna**
(908) 822-2324
youthaffairs@tfas.net

**IT Services & Special Projects**
**Chivakula Bhanu**
(732) 767-1955
**Lanka Sreekant**
(908) 730-7127
info@tfas.net

**Advisor**
**Dama Venkaiah**
P:(718) 762-7173
F: (732) 886-7007
vdama@aol.com



**Editor: Kidambi Raghunath,** 1501, Pisaniello Court, South Plainfield, NJ 07080
Phone: (908) 753-6589 Fax: (908) 753-6891 Email: kidambi1@aol.com

**Editorial Committee:** Dr. Murty P. Bhavaraju, Mrs. Bharati Bhavaraju, Mr. Bose Bethanapalli, Mr. Ramakrishna Chalikonda, Mr. Shanthikumar Chilumula, Dr. Prasad Chodavarapu, Dr. Janani Krishna, Mr. Diwakar Peri, Mr. Rao Potharlanka, Mrs. Prabha Raghunath, Dr. K.V. Rao, Dr.Devarakonda Srinivasa Rao, Dr. Kalasapudi Srinivasa Rao, Dr.Pemmaraju Venugopala Rao, Mr. Anantha Sudhaker Uppala


## మా మాట

చిత్రభాను ఉగాది తెలుగు వారికి క్రొత్త సంవత్సరాన్నే గాకుండా, తెలుగు కళా సమితికి క్రొత్త కార్యవర్గాన్ని కూడా తెచ్చింది. ఈ పుటలో ఎడమవైపు ముద్రితమైన పేర్లు చూస్తే, కొన్ని పాతపేర్లు, కొన్ని కొత్త పేర్లు వెరసి క్రొత్త కార్యవర్గం మీకు తెలుస్తుంది. ఆగస్టు 11వ తేదీన జరగనున్న "సమ్మర్ పిక్నిక్"కు అధిక సంఖ్యలో విచ్చేసి క్రొత్త కార్యవర్గానికి ఉత్సాహాన్నిచ్చి, ఉల్లాసాన్ని మీరు పొందండి. పూర్తి వివరాలకై ప్రక్క పేజీలో నున్న 'ఫ్లయర్' చూడండి.

ఈ సంచిక పుటలు తిరిగేస్తుంటే మీకు కొంత తేడా కనబడుతుంది. అనివార్య కారణాలవల్ల శ్రీ రఘునాథ్ గారు, ఈ సంచికను మీ ముందుకు తీసుకురావలసిన బాధ్యతను నాకు అప్పగించారు. అనుభవరాహిత్యంవల్ల ఏమైనా తప్పులు దొర్లితే సహృదయంతో సరిదిద్దుకొనగలరు. మరొక విషయం - అమెరికా తెలుగు రచయితల వద్దనుండి సరిపడా రచనలు అందక పోవడం. ఈ కారణంవల్ల ఆంధ్ర దేశంలో నివసిస్తున్న వారి రచనలు, ఆంధ్రజ్యోతిలాంటి వారపత్రికల్లో ముద్రితమైన రచనలు ఈ పత్రికలో పొందుపరచాల్సి వచ్చింది. అమెరికాలో నివసిస్తున్న తెలుగువారల నుండి మరిన్ని రచనలను అహ్వానిస్తున్నము. ఈ పత్రిక మండువేసవి బారి నుండి రక్షించే విసనకఱ్ఱలా కాకుండా, మన సంస్కృతి, మనభాషలపై మమకారాన్ని పెంచే వస్తువుగా మీకు ఉపయోగపడితే మాకష్టానికి ఫలితం దక్కినట్లే.

మీ నేస్తం - అనంత సుధాకర్

## విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1 | మా మాట | 3 |
| 2 | అధ్యక్షురాలి కలం నుండి.... | 4 |
| 3 | వార్తలు-విశేషాలు | 4 |
| 4 | జయ్యతిలింగ జననీ-మాడుగుల భాస్కర శర్మ | 7 |
| 5 | The precious key chain-Sailakshmi | 9 |
| 6 | Her Story - Srinivasa Prasad Peddu | 9 |
| 7 | Oddissi - Bulusu Lakshman | 9 |
| 8 | మౌల్వీనసీరుద్దీన్ - మహీధర నళినీమోహన్ | 11 |
| 9 | కన్నయ్య వచ్చాడు - చల్లా సత్యవతి | 12 |
| 10 | తల్లిప్రేమ - బి.వి. శ్రీదేవి | 15 |
| 11 | మెఱుపులు .... - వేమూరి వేంకట రామనాథం | 16 |
| 12 | అమెరికా తెలుగు సామెతలు - లీల | 17 |
| 13 | గరికపోచ - సుప్రభ | 19 |
| 14 | రోదసీలో ఉత్పాతాలు.... -.టి. విజయచంద్ర | 20 |
| 15 | కోత-అడ్డుపైకోత - ఎ.కమలం | 25 |
| 16 | సారస్వత సమూహం నివేదిక | 29 |
| 17 | మహన్యాసం-శ్రీ రుద్రార్చనం - రాధికా శాస్త్రి | 30 |
| 18 | ఏటుకూరివారి .... - సత్యవాడ ఇందిరాదేవి | 33 |
| 19 | హృదయం; జీవితం - సునీత | 38 |
| 20 | Matrimonials | 38 |


ముఖచిత్రం : వింటారా...మనసా 'రా'

చిత్రకారుడు: విజయ్ జవ్వాజి


**ADVERTISEMENT DONATIONS**: Inside Full page: $300, Half page: $180 Quarter Page: $100 per year. For cover ads please call the editor.
Our year starts in January and we usually prorate the ads thru December.

The articles published and the views expressed are those of the of the authors only and not necessarily reflect the opinions of either the editors or TFAS



We acknowledge with thanks Mr. Kanuri Jagadish Prasad, Editor and the Manage-ment of Andhra Jyothi weekly and Mr. K.V.Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines - TFAS & TJ Committees.

## అధ్యక్షురాలి కలం నుండి.......

తెలుగు జ్యోతి పాఠకులకు,

నమస్కారములు.

2002-2003 సంవత్సరాలకు గాను క్రొత్త కార్యవర్గం ఎన్నికైంది. గత నాలుగు సంవత్సరాలుగా డా. జననిగారి అధ్వర్యంలో తెలుగు కళా సమితి అంచెలంచలుగా అభివృద్ధి చెందినది. తెలుగువారికి తె.క.స. అంటే మరింత గౌరవం, అభిమానం ఏర్పడింది.

క్రొత్త అధ్యక్షురాలిగా తె.క.స.ని ముందుకు నడిపించవలసిన బాధ్యత లభించడం పట్ల నాకు ఆనందంగా ఉంది. గత 3 సంవత్సరాలుగా తె.క.స. కార్యవర్గంలో Annual Events trustee గా పనిచేసిన అనుభవంతో, మీ అందరి సహకారంతో ఈ గురుతర బాధ్యతను నిర్వహించగలనన్న నమ్మకం వుంది. గౌరవనీయులైన శ్రీ దామా వెంకయ్య, శ్రీ కె.వి. రావు, శ్రీ నర్రా, శ్రీ బండారు రాజారావు, శ్రీ భావరాజు మూర్తి, శ్రీ డా. వేమూరి రామనాథం, డా. కిడాంబి రఘునాథ్, శ్రీ చలికొండ రామకృష్ణ, డా. జననీ కృష్ణ గారలు మరియు ఇతర ప్రముఖుల సహకారంతో తెలుగు కళా సమితిని మరింత అభివృద్ధి చేయాలన్నది నూతన కార్యవర్గం అభిలాష. తె.క.స.ని మీకు మరింత చేరువగా వచ్చేటట్టు చేయాలని ట్రస్టీలందరు తహతలాడుతున్నారు. తెలుగు జ్యోతిని వెబ్ ద్వారా కూడా అందించాలని, తె.క.స. వెబ్ సైట్‌ను మరింత మెరుగు పరచాలని, ఈ కంప్యూటర్ శకాన్ని వినియోగించుకోవాలని మా సంకల్పం.

" నేటి బాలలే రేపటి పౌరులు", వారికి మన భాష, సంస్కృతిని నేర్పవలసిన అవసరం చాలా ఉంది. ఈ సదుద్దేశంతో శ్రీ కొవ్వలి గోపాల కృష్ణ గారు, శ్రీమతి కాశీనాధుని రాధ గారు మరియు నేను వివిధ ప్రదేశాల్లో తెలుగు స్కూళ్ళను నడుపుతున్నాము. మరిన్ని వివరాలకై కార్యవర్గ సభ్యులను సంప్రదించగలరు.

మన సాంస్కృతిక మరియు ఇతర కార్యక్రమాలను నిర్విఘ్నంగా, సాఫీగా అనుకున్న ప్రకారంగా నిర్వహించాలంటే; మనకంటూ ఒక స్వంత భవనం ఎంతో అవసరం. మీ అందరి సహకారంతో మనకంటూ ఒక స్థలాన్ని సంపాదించాలని కృషి చేస్తున్నాము. హైస్కూలు పూర్తిచేసిన ఆర్థిక స్థోమత లేని విద్యార్థుల కాలేజి చదువులకై స్కాలర్ షిప్ లను ఏర్పాటు చేయాలని అనుకుంటున్నాము.

ముమ్ముందు జరగబోయే తె.క.స. కార్యక్రమాల్లో యువతకు (కాలేజీ విద్యార్థులు), యువ కుటుంబాలకు మరియు గత కొన్ని సంవత్సరాలలో ఇక్కడకు విచ్చేసిన తెలుగువారికి అవకాశాలివ్వాలని ప్రయత్నిస్తున్నాము. లలితకళలలో మీకు ప్రవేశం ఉంటే తప్పక మమ్మల్ని సంప్రదించగలరు. అలాగే మన కార్యక్రమాలు దిగ్విజయంగా జరగడానికి వాలంటీర్ల అవసరం ఎంతో ఉంది. ఉత్సాహవంతులు వాలంటీర్లుగా ముందుకు వచ్చి తె.క.స. కార్యక్రమాలు బాగా జరగడానికి తోడ్పడ వలసిందగా మనవి చేస్తున్నాను.

జూన్, 2వ తేదీన శ్రీ చిట్టి శర్మ గారింట్లో "సారస్వత సమూహం" జరిగింది. కొంతకాలంగా ఆగిపోయిన ఈ కార్యక్రమం తిరిగి ప్రారంభిచడం చాలా సంతోషంగా ఉంది. ఈ సమూహాలు తిరిగి ప్రారంభం కావడానికి కృషి చేసిన వారందరికీ కృతజ్ఞతలు.

ఆగష్టు 11వ తేదీన తె.క.స. వనవిహార కార్యక్రమం జరుపడానికి నిర్ణయించాము. పూర్తి వివరాలకై ఈ పత్రికలో చూడగలరు. ఈ విషయాన్ని మీ బంధుమిత్రులకు తెలియపరచి, ఎక్కువ సంఖ్యలో విచ్చేసి దిగ్విజయం చేయవలసిందిగా ప్రార్థన.

ఈ సంస్థ మీ సంస్థ. మీ సహాయం, సహకారం తెలుగు కళాసమితి జీవం.

\- సత్యవేణి

## వార్తలు - విశేషాలు

\- 7వ ఆటా (అమెరికన్ తెలుగు అసోసియేషన్) మహా సభలు Dallas (Texas) లో జూలై 4 - జూలై 7 వ తేదీల మధ్య ఘనంగా జరిగాయి. ఈ సమావేశానికి ఆంధ్రదేశం నుండి శ్రీ వై.యస్.రాజశేఖర్ రెడ్డి (కాంగ్రెస్ నాయకుడు), శ్రీ టి. సుబ్బిరామి రెడ్డి (పారిశ్రామికవేత్త), కుమారి సౌందర్య (సినీతార), శ్రీ యస్.వి.కృష్ణారెడ్డి (సినీ దర్శకులు, రచయిత), శ్రీ వందేమాతరం శ్రీనివాస్ (సినీ గాయకులు, సంగీత దర్శకులు) , శ్రీ గంగాధర్ (సినీ గాయకులు) లాంటి ప్రముఖులెందరో విచ్చేసారు.

\- ప్రముఖ కార్టూనిస్టు, హాస్యకథా రచయిత శ్రీ మల్లిక్ గారు జూన్ 22వ తేదీన శ్రీ కొవ్వలి గోపాల కృష్ణ గారు నిర్వహిస్తున్న బాలభారతి స్కూల్ సందర్శించారు. తన అనుభవాలను, అనుభూతులను విద్యార్థులతోనూ, వారి తల్లిదండ్రులతోనూ పంచుకొన్నారు. తనదైన ప్రత్యేక శైలిలో హాస్యరసాన్ని చిలకరించి అందరినీ పులకరింపజేసారు.

\- ప్రముఖ కాంగ్రెస్ నాయకులు శ్రీ వై.యస్.రాజశేఖర్ రెడ్డి (ఆంధ్రప్రదేశ్ విధానసభ ప్రతిపక్ష నేత) గారు న్యూయార్క్ సందర్శించారు. జూన్ 21వ తేదీ సాయంత్రం న్యూయార్క్ నగరంలోని ఫ్లషింగ్ దేవాలయ కమ్యూనిటీ హాల్లో ఆయన ప్రసంగించారు. తరువాత శ్రీ వై.యస్.రాజశేఖర్ రెడ్డి గారి గౌరవార్థం విందు జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఆటా, తానా, TLCA, TFAS సంయుక్తంగా నిర్వహించారు.

\- తెలుగు కళాసమితి అధ్యక్షురాలు శ్రీమతి సత్యవేణి గారు EBC రేడియోలో జరిగిన పరిచయ కార్యక్రమంలో పాల్గొన్నారు. జూన్ 28వ తేదిన జరిగిన ఈ కార్యక్రమంలో వారు TFAS గురించి శ్రోతలకు వివరించారు.

\- డా. రామకృష్ణ, శ్రీమతి రత్నకుమారి సీతాల గార్ల పుత్రుడు డా. రాజారాం సీతాల గారి వివాహం డా. కరేన్ రోథ్ (Mr. జాన్, Mrs. కాథలీన్ గార్ల పుత్రిక)తో వైభవంగా జరిగింది. జూన్ 29, 2002 నాడు న్యూజెర్సీలో జరిగిన ఈ శుభకార్యానికి బంధు, మిత్రులు అధిక సంఖ్యలో విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. డా. సీతాల రామకృష్ణ గారు ఇంతకు ముందు తెలుగు కళాసమితి ట్రస్టీగా పనిచేసారు. నూతన వధూవరులకు తెలుగుజ్యోతి శుభాకాంక్షలు.

# Telugu Fine Arts Society

## తెలుగు కళా సమితి

Invites you for

# The Family Picnic

Sunday, August 11th 2002 from 1 PM to 7 PM, at
Johnson's Park, Grove 1, River Road, Piscataway, New Jersey



The picnic area is situated alongside Raritan River
Attractions: Zoo Park, Tennis Courts, Children Play area

**Games, Entertainment and Tasty Andhra Food!**

Come with Family and friends, have fun and enjoy the beautiful out doors!

Donation: $6 per person (Children under 4 years are free)

For further information visit **www.tfas.net** or please contact

| | | | |
|---|---|---|---|
| Dr. Satyaveni Rao | (973) 335-7671 | Mr.Anantha Sudhaker Uppala | (732) 906-9460 |
| Mrs.Radha Kasinadhuni | (973) 366-2177 | Dr. Srinivasa Rao Kalasapudi | (718) 347-9070 |
| Mr. Bhanu Chivakula | (732) 767-1955 | Mr. Gopala Krishna Kovvali | (908) 822-2324 |
| Mr. Subba Rao Pingali | (973) 635-2467 | Mr. Srikant Lanka | (908) 730-7127 |

*Directions to Johnson's Park*

1. FROM 287 NORTH: Exit 9 - River Road, Right at exit - proceed on River Road towards Highland Park (The park begins on your right at Johnson drive), Pass the Rt 18 Junction
   Enter the park at the first right turn, Look for Grove - 1
2. FROM 287 SOUTH: Exit 9 - River Road, Left at exit - proceed on River Road towards Highland Park (The park begins on your right at Johnson drive), Pass the Rt 18 Junction
   Enter the park at the first right turn. Look for Grove - 1
3. FROM NEW JERSEY TURNPIKE NORTH OR SOUTH:
   Exit 10, Take 287 North, Follow directions From 287 South.
4. FROM GSP NORTH: Take Exit 130 / Route 1 South. Go about 2 miles (after passing Menlo Park mall on the right.), Take 287 North exit. Follow directions From 287 South.
5. FROM GSP SOUTH: After the Raritan Toll, bear right on the bridge taking the Route 287 North directions, Follow directions From 287 South.
6. FROM ROUTE 18 SOUTH : Right at bottom of John Lynch Bridge (River Road).

Have creative ideas? Want to volunteer? Like to conduct games?
Please contact any of the above.

## COSMIC GRANITE & MARBLE INC.

145 Division Street, Elizabeth NJ 07201

*Tel:* (908) 289 5005 *Fax:* (908) 289 5006

*Toll Free:* 1-866- 9 COSMIC; *Website*: www.cosmicgranite.com

***!! BUY DIRECT FROM IMPORTER/ WHOLESALER FOR SUBSTANTIAL SAVINGS !!***

VARIOUS SIZES OF TILES AND SLABS AVAILABLE IN STOCK

***Granite *Marble *Travertine *Slate**
***Limestone *Tumbled Marble *Onyx**
***Ceramic *Porcelain**

Kitchens, Baths, Fireplaces, Countertops,Wall Panels & Tables

*Residential & Commercial projects undertaken*

***Visit our conveniently located showroom / warehouse***

*Open Monday thru Friday; Call for Saturday appointments*

---

## Millennium Info Tech

**TEL: (609)-750 7120 FAX: (609)-750 1114** **http://www.mitiweb.com**

**55 Princeton Hightstown Road, suite 201,Princeton Junction NJ-08550**

**(Easily accessible from Princeton Junction Train Station and Bus station.)**

**GET THE SKILLS NOW FOR A BETTER CAREER TOMORROW**

**JOBS JOBS JOBS JOBS JOBS JOBS JOBS**

**Attend the Open house on this Saturday from 10AM to 12 PM.**

**We offer training in:**

Linux/UNIX/SOLARIS Admin.
Microsoft Technologies including .NET.
Oracle DBA.
Data Warehousing.
PeopleSoft.
Networking and other
HOT technologies.

**Classes are forming now and are closing fast. Call us immediately at (609)-750 7120.**

**We are accepting resumes for following positions:**

**People Soft CRM developers.**
**Oracle DBAs.**
**Cisco Network Engineers.**
**SIEBEL Developers.**
**Data warehousing and ETL Developers.**
**VB/ASP/.NET Web developers with Microsoft Certification.**

**Send your resumes to Jobs@mitiweb.com**

**With our excellent Fortune 500 company client resources, we provide placement assistance to qualified candidates. We pay top-notch salaries, and we also provide H1-B sponsorship & Green Card processing assistance.**

# జయ త్రిలింగ జననీ

జయత్రిలింగ జననీ - జయ జయహే జయ జన్మభూమి ॥జయ॥

1. జయ జనపద సయన శాతవాహన స్వాతంత్ర్య భూమి
జయ భారత గగన చంద్ర సమభాసిత తేజ భూమి
ఆంధ్ర, కోస్తా, తెలంగాణ అదిగో రాయలసీమ
అన్నపూర్ణ శుభ విశాల అతి పవిత్ర జనయిత్రీ ॥జయ॥

2. అష్ట దిగ్గజాంధ్ర కృష్ణ రాయ భువనవిజయ మాత
ఆదికవి ప్రసిద్ధ భారతానువాద భవ్య చరిత
అన్నమార్య త్యాగరాయ అమృతగాన రసవిముగ్ధ అద్భుతము !
అపురూపము! ఆంధ్రులకిది యదృష్టము॥జయ॥

3. ఓరుగల్లు, కృష్ణ మెదకు, ఒంగోలు విశాఖ నగరు కరీంనగరు,
విజయనగర, కడప, తూర్పు గోదావరి, కర్నూలు,
నిజామబాదు, ఖమ్మమాదిలాబాదు
అనంతా, పశ్చిమ గోదావరి హైద్రాబాదు
శ్రీకాకుళ, మహబూబునగర, చిత్తూరు, రంగారెడ్డి
నెల్లూరూ, గుంటూరు నెలకొనె త్రైవింశతి ॥జయ॥

4. గోదావరి, కృష్ణా జల వేద ఘోష శ్రవణము
తిరుమల శ్రీ శ్రీనివాసస్వామి దివ్య దర్శనము
భాగ్యనగర మతాతీత పాణి గ్రహణ స్పర్శనము
అద్భుతము ! అపురూపము ! ఆంధ్ర జన్మకదృష్టము ॥జయ॥

5. అరకులోయ, హార్స్లీగిరి, అద్భుత సౌందర్యాలు
అతి పురాతనమ్మైన అమరావతి శిల్పాలు
కాకతీయ నాగశిల్ప కన్యలుగల రామప్పలు
మాకవి గుండెలనిండా మరపురాని దృశ్యాలు ॥జయ॥

6. బౌద్ధ జైన మహ్మదీయ భారత హైందవశక్తి
ప్రభువుల ధీయుక్తి ప్రజల హృదయాలకు అనురక్తి
కలిపిన జాతీయశక్తి కదలివచ్చె, కదలివచ్చె
గణతంత్రం ! స్వాతంత్ర్యం ! ప్రణమిల్లిన పుణ్యభూమి॥జయ॥

7. పోతనాంధ్ర భాగవతము, తిక్కన కవితామృతము
శ్రీనాథుని శృంగారము, ఈ నాటికి బంగారము
ఆంధ్ర భోజ సాహిత్యము ఆముక్తమాల్యద
అతి మధుర కవిత్వ ధారలందుకొన్న మాజననీ ॥జయ॥

8. కందుకూరి సంస్కరణలు - కావ్య నవ్య రీతులు
కన్యాశుల్కం వ్రాసిన గురజాడకు జోతలు
రాయప్రోలు 'తృణకంకణ' రసిక తత్త్వ భావనలు
రామాయణ కల్పవృక్ష రచయితకు నమస్సులు ॥జయ॥

9. ఎంకిపాట నండూరికి, విదురించిన శ్రీశ్రీకి
కృష్ణ శాస్త్రి గీతాలకు, రావిశాస్త్రి నవలలకు
తిరుపతి వేంకటకవులకు, త్రిపురనేని భావాలకు
దివ్య సుమాంజలు లివిగో! తెలుగు తల్లి తీసుకో ! ॥జయ॥

10. కాళోజీ 'నాగొడవ' కవితా సంపుటి నీవే!
కవితానిధి దాశరథీ కలల తెలంగాణ నీవె!
పుట్టపర్తి నారాయణు పుణ్య మాతృ భూమివీవె!
సినారే విశ్వంభర చిద్విలాసమీవేలే ॥జయ॥

11. 'గద్దరు' గానంలో గల గమకము నీవేలే!
సిద్ధాంతం విప్లవాల చిన్న మలుపు తిప్పినట్టి
నగ్నమునీ, ఆరుద్రా నవకవి వరవరరావూ
నమ్మిన భూమివినీవే ! అమ్మగ నిలచితివీవే ॥జయ॥

12. రామారావ్, బాపిరాజు రాసిన చిత్రాలు నీవె !
రాఘవ నటనా కౌశాల నాణ్యత నీవేలే !
ఘంటసాల వినిపించిన గానం నీవేలే !
కరుణారస దాయిని ! మాకన్నతల్లి వీవేలే ! ॥జయ॥

13. చంద్రవంకసెలయేరు, జలపాతంచూసినా
కొల్లేటి సరస్సులోని అల్లరి పక్షులగన్నా
కొండవీటి కోటలోని కొలనును తిలకించినా
మనోహరం ! నీ రూపం ! మంత్రముగ్ధ సురచాపం ॥జయ॥

14. కూచిపూడి, భరతనాట్య కోమలి నీవేనే !
కొండపల్లి బొమ్మలోని నిండుదనం నీవేనే !
కాళహస్తి కలంకారి, సిద్దిపేట చిత్రానివి
కలపశిల్పరకళ నిర్మలు - కళాకారకుంచెవీవె ॥జయ॥

15. ఆ పన్నుల రక్షకునకు గోపన్న వినిర్మితమగు
భద్రాచల మందిరము - భక్త కోటివందితము
కులీకుతుబుషాహీ గొప్ప గురుతు చార్మినారు
సామరస్యమగు మతముల ధామము హైద్రాబాదు ॥జయ॥

16. గంగిరెద్దు, హరిదాసుల గలగలగల సంక్రాంతి,
చెంగున ఎగిరే 'కోయ'ల కొమ్మునృత్య ప్రతీతి,
తిరణాలకు వచ్చే ప్రభ దివ్య శోభ తెలుగుజాతి,
బుర్రకథలు, యక్షగానములు నీకే బహుప్రీతి ॥జయ॥

17. బుడుబుక్కల వాద్యాలు, ఎడ్లబండి పందాలు
పులివేషపు ప్రదర్శనలు, పుట్టినవీ నీలోనే!
కోమలమగు గోరింటల గోళ్ళ రంగు శోభలు
గోండు జాతి నాట్యమైన 'గుసాడీ' నీవమ్మా ॥జయ॥

18. చెమ్మచెక్క, పడుచుపిల్ల చేరడేసి మొగ్గ వేసె,
"చెడుగుడు చెడుగుడు" లాడే బుడత అడుగు ముందుకేసె,
తెలంగాణ బతుకమ్మల పులకించిన మహిళలు
తెలుగు తల్లి నీ సంస్కృతి! తెలిసెనిదే ఇదేలే ॥జయ॥

19. నందమూరి, అక్కినేని నటనలోని విశేషాలు,
ఘంటసాల సుశీలలు, జానకి బాలూ పాటలు
సకలంనీలో చూసే జన్మ మాకు కలిగేను
ధన్యులమో తెలుగు తల్లి ! ధన్యులమమ్మా ॥జయ॥

*మాడుగుల భాస్కరశర్మ*
*వరంగల్.*

8

*Bringing you taste of Hyderabad...*

# Deccani

## Authentic Hyderabadi Cuisine

*Food From the Fabled Land of*
*Hyderabad (Deccan), India*

**Biryanis * Kebaabs**
**Kheema * Naan aur Rotiyan**
**Baghara Baingan * Mirchi-ka-Salan**
**Double-ka-Meetha * Khubani-ka-Meetha**
**And much more..............**

Saath Samunder Paar,
Hyderabadi Khana!
Parivaar Ke saath,Zaroor Aana!

***Celebrate your Birthday with us and take $10 Off***

**691 Route1South & Wooding Avenue, Edison NJ 08817**
**Tel 732 819 9110, 732 819 0404, e:dndfoods@yahoo.com**
**(Former Madras Gardens/Mothi Mahal location)**

**Introducing Lunch Buffet for only $8.95**
**Monday, Wednesday, Thursday and Friday from 12 Noon onwards**
**Includes Rice with: Two Vegetable Curries, Daal or Sambar, Tandoori Chicken/Chicken/Lamb Curry, Papad, Salad and Dessert with Naans served fresh at the table.**

*Bringing you Home Food......*

# Dakshin Café

A South Indian Tiffin Home

**Separate Exclusive Vegetarian Kitchen**
**Personalized, attentive 'Service with a Smile'**
**Conveniently located, with ample parking**
**Wide selection of Tiffins and full Meals**
Traditional South Indian 'Tumbler Coffee' is our special attraction
**OPEN ALL SEVEN DAYS**

691 Route1South & Wooding Avenue, Edison NJ 08817
Tel 732 819 9110, 732 819 0404, e: dndfoods@yahoo.com

*(Former Madras Gardens location)*

## The precious Key-Chain
**(On graduation day)**

The precious 'key-chain', given by your parents, is
In your pocket, holding the keys of
Platinum, Gold, Silver and Copper.
They all open the white box of "Purity",
Wishing you to lead a righteous prosperous life,
And lead you to climb the mountain of "Happiness".

The Platinum key opens the evergreen box of
"Past-Memories", the foundation of your life,
Leading (you) to the house of "Self-analysis".
Understanding the stones of qualities and values,
Prepares you to reach the peak of the mountain.

The Gold key opens the pure red box of
"Reasoning", putting you into other's shoes and
Leading you to the house of "Judgment".
Understanding the shoelaces, the people and
circumstances;
Rightly makes you to climb the mountain easily
and safely.

The silver key opens the golden yellow box of "Wisdom"
To discriminate 'good-bad' around you,
Leading to the house of "Decision".
Removing the obstacles of thorns and bushes,
Makes the path clear in climbing the mountain.

The Copper key, the most precious one, opens the age old
Orange box of "Holy Spirit", protecting you from evil,
And leading you to the house of "Intuition".
"Sailakshmi" prays to the Lord Venkateswara,
To join hands with you all along your path.

**Sailakshmi**
**-Hamilton,OH**

## Her Story

Village chants to hold or not a glowing fetus,
Of an ultrasound, a torn leaf of a budding lotus,
Some care man has given to his future Maker,
'If not built for the plow let's just rake Her!'

Of life, castling the young Princess in a glass cage,
Shields from insecurity, form a delicate column in age,
Style and beauty to entice a carnal importunity,
Boys will be boys, once upon an opportunity.

Deserted purity, this tradition will not let,
Chores and features erect of Her a fine target,
Grooms bid selves, like at a sheep's fair,
Such trade savages the land and it's pure air.

Decisions seem worthy, rippling from the warden's mind,
Mother kneels with little dare hoping one will be kind,
Princess passes life in light of other's colored ideal,
Soon Her world shapes, as mate's does, to be real.

In union yielding to a singular social expression,
Often dimming the candle of an elegant impression,
Phases of the moon... Her grand companion,
Bashfulness clawing at an immature opinion.

By Motherhood babies dictate Her young life,
Sharing time with a kitchen to be a noble Wife,
Seasons pass, from kin's tonic and a warm coat,
Knowing of compromise growth rests in Her throat.

Potter minds not of a mannequin or a figurine,
Decayed melancholy paints their life to be fine,
World dissolves upon the pyres of the passing king,
As she falls to the Earth like a bird without a wing.

**- Srinivasa Prasad Peddu**

## ODDISSI

The nuances of the dance
Express the language of the heart.
The rhythms of the song
Raise a tone of obeiscence to
Lord Jagannath -
The Lord of the Universe.
As she dances to this tune
The steps seem to tread into
A world of infineteness.
The sound reverberates across
The hall.
The phases change to bring forth
A varied pattern of movements -
She seems to enliven
The manifold traditions, cultures
And
The architectural niches -
And carve a niche for herself -
Wherein is enshrined the glory of
The land named Orissa today!
The dance, the dancer made for
Each other.
The effect of both -
A difference to one and all
Together.

**- Bulusu Lakshman, Edison, NJ**


A passion is forever
In dazzling diamonds and shimmering gold
Sona Jewelers creates designs that remain
With every woman as her most treasured fantasy
DIAMOND GIA GRADUATE
SONA
JEWELLERS
22 kt Gold
Diamond Center
16 Marconi Avenue, Iselin, NJ 08830
Ph: 732-283-4768
Fax: 732-283-7383
E-mail: sonj@aol.com




డాక్టర్ మురళీధర నళినీ మోహన్



## పుచ్చకాయ

మౌల్వీ నసీరుద్దీన్ ఒకనాడు ఎండవేళ గ్రామాంతరం వెళ్ళవలసి వచ్చింది. దారిలో ఒక పేద్ద పుచ్చకాయ కొని, చెట్టునీడను కూర్చుని, చాకుతో కోసి సగం తిన్నాడు. కడుపు నిండిపోయింది. మిగిలిన చెక్కని మోసుకుపోవడం ఎల్లాగా? దానిని అక్కడే చెట్టుకింద వదిలేశాడు.

'ఈ దారిని వచ్చిన బాటసారి ఎవడైనా ఈ చెట్టు కింద పుచ్చకాయ చెక్కని చూసి, ఎవరో గొప్ప సేఠ్‌జీ ఇక్కడ ఆగేడు కాబోలు అనుకుంటాడు పోన్లే' అని ఊహించుకుని, తృప్తిగా ఎదరకి సాగి పోయాడు.

కాని, కొంత దూరం నడిచేసరికి అతడికి దాహం వేసింది. వెంటనే వెనుదిరిగి, ఆదుర్దాగా ఆ చెట్టుదగ్గరకు పరుగెత్తుకు వచ్చాడు. ఈలోగా ఎవడైనా వచ్చి ఆ పుచ్చకాయ చెక్కని తినేశాడోమోనని భయపడ్డాడు. కాని ఆ చెక్క ఇంకా అల్లాగే వుంది. సంతృప్తిగా దానిని తినేసి, తొక్కలు చిందరవందరగా పడేశాడు.

"ఈ దారిని వచ్చిన బాటసారి ఎవడైనా ఇక్కడ సేఠ్‌జీతో పాటు అతడి నౌకరు కూడా వచ్చి వుంటాడు అనుకుంటాడులే పోనీ' అని ఊహించుకుంటూ మళ్ళీ ఎదరకి కాలుసాచేడు మౌల్వీ.

మరికొంత దూరం నడిచేసరికి మళ్ళీ ఆకలీ, దాహమూ మొదలు అయాయి. వెంటనే అతడు వెనక్కి తిరిగి, గబగబా ఆ చెట్టు కిందకి చేరుకున్నాడు. అక్కడ పడి వున్న పుచ్చకాయ చెక్కులలో తెల్లని భాగాన్నంతా పళ్ళతో కోరి తినేసి, వెళ్ళిపోతూ ఇల్లా అనుకున్నాడు.

'ఈ చెట్టు కిందకి వచ్చిన బాటసారులు ఇక్కడ సేట్‌జీతో బాటు అతడి నౌకరులు, గాడిదా కూడా ఆగి వుంటారు అనుకుంటారు పోన్లే'.

## ప్రాణం మీద తీపి

ఒకనాడు తైమూర్ చక్రవర్తి మౌల్వీనసీరుద్దీన్‌తో వేళాకోళానికి ఇల్లా అన్నాడు.

"నిజం చెప్పు నీకు రాజు అవాలని వుందా?"

మౌల్వీ భయం నటిస్తూ ఇల్లా అన్నాడు.

"లేదు బాబోయ్ లేదు. రాచరికం పగవాడికి కూడా వద్దు"

"ఏం అల్లా అంటున్నావు?"

"నా ప్రాణం నాకు తీపి"

"నాకర్థం కాలేదు"

"దేవర వెయ్యేళ్ళు వర్థిల్లాలి! ఇందులో అర్థం కాకపోవడానికి ఏముంది? నా జీవితంలో ఇప్పటివరకు ఇద్దరు ప్రభువుల దుర్మరణాలు చూశాను. దేవుడు దయదలిస్తే ఇంకా ఇటువంటివి ఎన్ని చూస్తానో. కాని, వీరిలో ఏ ఒక్కడూ ఈ నసీరుద్దీన్ మౌల్వీ చావు చూడడు కదా?"

## పోయిన సరుకు

అర్థరాత్రి వేళ మౌల్వీ నసీరుద్దీన్ వీధిలోకి వెళ్ళి, అటూ ఇటూ తిరుగులాడుతున్నాడు. అవి చీకటి రాత్రులు. దూరంగా కుక్కలు వుండి వుండి మొరుగుతున్నాయి. వీధులన్నీ నిర్మానుష్యంగా ఉన్నాయి. అంతలో ఒక రక్షక భటుడు దొంగ అని అనుమానించి మౌల్వీని పట్టు కున్నాడు.

"ఏయ్! ఇంత రాత్రివేళ ఈ వీధుల్లో ఏం చేస్తున్నావు?"

"పోగొట్టుకున్న సరుకు కోసం తిరుగుతున్నాను" అన్నాడుమౌల్వీ.

"ఎవరో పోగొట్టుకున్న సరుకు ఎత్తుకు పోదామని వెతుకుతున్నావా? నాతో ఇల్లా మాట్లాడడానికి ఎంత ధైర్యం నీకు! పద ఠాణాకి"

"ఎవరో పోగొట్టుకున్న సరుకు కోసం కాదు బాబు! నా స్వంత సరుకే పోయింది!"



"ఇక్కడ పోయిందని నీకు బాగా తెలుసా?"

"ఇక్కడ కాదయ్యా! మా ఇంట్లోనే పోయింది"

"నీ కొంపలో పోయిన వస్తువు కోసం వీధిలో వెతుకుతున్నావా? నీకేమైనా పిచ్చా?"

"కొందరు నాకు పిచ్చి అంటారు. కొందరు కాదంటారు"

"ఇంతకీ నువ్వు ఎవరు అసలు?"

"నసీరుద్దీన్ మౌల్వీని"

"ఓహో మీరా? ఈ మాట ముందరే చెప్పారు కారు. ఇంతకీమీరు పోగొట్టుకున్న ఆ వస్తువేమిటి?"

"నిద్ర" అన్నాడు మౌల్వీ.

# కన్నయ్య వచ్చాడు

చల్లా సత్యవతి, న్యూ జెర్సీ

శ్రీ కృష్ణజయంతి హిందువులకు ఎంతో ప్రీతికరమైన పండుగ. ఆ బాలగోపాలుని మధుర గాథలను ఆ బాలగోపాలం వీనుల విందుగా విని ఆనందిస్తారు. భాగవతంలోని పోతన గారి తేనెలూరే పద్యాలకు పరవశింపని ఆంధ్రులుండరు. దేవకి వసుదేవుల నోముల పంటగా శ్రావణ బహుళ అష్టమినాడు భగవంతుడే కృష్ణుని రూపంలో అవతరించాడు. అయినా ఆ బాలుని బాల్యక్రీడలను కన్నుల పండుగగా చూచి ఆనందించే భాగ్యం ఆ తల్లిదండ్రులకు లేదు. ఆ అదృష్టమంతా నంద యశోదలకు, రేపల్లెవాడలోని గోపగోపీ జనాలకు లభించింది. మన భారత దేశంలో ఉత్తరాన మధుర బృందావనం, దక్షిణాన ఉడిపి, గురువాయూరు క్షేత్రాలలో కృష్ణాలయములు ప్రసిద్ధమయినవి. శ్రీకృష్ణుని జన్మదిన సందర్భంగా అక్కడ జరిగే ఆరాధనలు భజనకార్యక్రమాలు చూడతగినవి.

తెలుగు నాట నారాయణ మూర్తి యశోదమ్మలు సంపన్న గృహస్థులు. అనేక దానధర్మాలు, దైవకార్యాలు చేసి, గ్రామస్థుల ఆదరాభిమానాలను పొందినవారు. వారింట్లో ప్రతి సంవత్సరం శ్రీ కృష్ణజయంతి ఉత్సవాలు ఘనంగా జరిపించడం ఆచారమైనది. కాని రెండు సంవత్సరాల క్రితం నారాయణమూర్తి గారు మరణించడం వలన ఆపివేయడం జరిగింది. యశోదమ్మను భర్త మరణం ఎంతో కృంగదీసింది. కొన్నాళ్ళపాటు విరక్తి భావంతో తనలోతనే భాధ పడుతూ గదిలోనే ఉండిపోయారు. క్రమంగా తానే ధైర్యం తెచ్చుకొని, భగవంతుడు ప్రసాదించిన జీవితాన్ని నిరర్థకంగా గడిపివేయడం మంచిదికాదని గ్రహించి,వీలైనంతవరకు దైవకార్యాలు చేయడం పేదసాదలకు చేతనైన విధంగా సహాయపడడంలో నిమగ్నులయ్యారు. ఆమెకు చిన్నపిల్లలపై అపారదయ. వారు దేవుని స్వరూపాలనీ, వారిని ఆదరించడం తన కర్తవ్యమనీ తలచేవారు. కొందరు విద్యార్థులకు స్కూలు జీతాలు కట్టేవారు. కొందరికి పుస్తకాలు కొనిచ్చేవారు. మరీ పేద పిల్లలను తమ ఇంట్లోనే ఉంచుకొని వారికి విద్యా బుద్ధులు నేర్పించే ఏర్పాటు చేసేవారు.

వారింట్లో పనిమనిషి రాములమ్మ కొడుకు గోపి వారింట్లోనే ఉండి చదువుకొంటూ ఈ సంవత్సరం మెట్రిక్ పరీక్షలు వ్రాశాడు. అతడు తనకు లభించిన సదవకాశాన్ని చక్కగా ఉపయోగించుకొని, ఇంట్లో వారందరికీ ప్రేమపాత్రుడైనాడు. యశోదమ్మను తల్లిగా గౌరవించడమే కాకుండా, తనకే అవసరం కలిగినా, ఆమెతో చెప్పి, సలహాలను, సహాయాలను కూడా పొందే అర్హత, చనువు కూడా సంపాదించుకొన్నాడు.

యశోదమ్మగారి ఒక్కగానొక్క కొడుకు, మాధవుడు తండ్రి స్వర్గస్థుడైనాక పరిస్థితులను అర్థం చేసుకొని, స్వంత ఊళ్ళోనే ఉంటు తన బాధ్యతలను నిర్వహిస్తున్నాడు. "అగ్రికల్చరల్ బి.యస్.సీ." పూర్తి అవగానే స్వంత భూములను మిగతా ఆస్థులను చూసుకొంటూ, తల్లికి ఏమాత్రం కష్టం కలుగకుండా నడుచుకొంటున్నాడు.

అతని భార్య నీలిమ పట్నంలో పెరిగి, చదువుకున్న పిల్ల. కొత్తలో ఆ పల్లె వాతావరణం ఆమెకంతగా నచ్చక పట్నంలో కాపురం పెట్టడానికి భర్తను ఒప్పించడానికి ప్రయత్నం చేసింది. కాని మాధవ తాను పుట్టి పెరిగిన ఊళ్ళో లభిస్తున్న గౌరాభిమానాలు మరో చోట దొరకవని అంతేగాక, ఈ పెద్ద వయసులో తల్లి మనసు నొప్పించడం భావ్యం కాదని, భార్యకు విడమరచి చెప్పి సమాధానపరచగలిగాడు. నీలిమ అర్థం చేసుకొని, ఆ ఊళ్ళోనే తన వయస్సు వారితో స్నేహం చేసుకొని తృప్తి పడింది. నాలుగు సంవత్సరాలలో ఇద్దరు బిడ్డల తల్లి అయిన ఆమెకిప్పుడు తీరికేలేదు. వారి ఆలనా పాలనా, సంరక్షణలతోనే సమయం గడిచి పోతోంది. యశోదమ్మ సజ్జన గోష్ఠితోనూ సద్గ్రంధ పఠనంతోనూ ప్రశాంతంగా గడుపుతున్నారు. ముద్దులొలికే మనుమలు గీతా వంశీలతో ఆమెకు రోజులు సంతోషంగా జరుగుతున్నాయి.

ఈ సంవత్సరం శ్రీ కృష్ణ జయంతి చాలా వైభవంగా జరిపించాలని అందుకు తగు ఏర్పాట్లను మాధవ చేయిస్తున్నాడు. ఇంటికి ముందుగా పెద్ద పందిరి వేశారు. మామిడాకులతో, అరటిచెట్లతో అలంకరించిన ఒక మందిరాన్ని నిర్మించి, దానిలో నిలువెత్తు మురళీ కృష్ణుని పాలరాతి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. పట్టు పీతాంబరం ధరించిన ఆ గోపాలుడు రంగురంగుల పూలమాలను ధరించి నవ్వులు చిందిస్తున్నాడు. రైతులు పాలు, పెరుగు కావిళ్ళతో తెచ్చి కొట్టు గదిలో పెడుతున్నారు. కొందరు గుమ్మడి పళ్ళను, కొబ్బరి బోండాలను, కూరగాయలను తెస్తున్నారు. నిలువెత్తు అమృతపాణి అరటిగెలలు వ్రేలాడదీశారు. వంట బ్రాహ్మలు వచ్చి తమతమ పనులలో నిమగ్నులయ్యారు. యశోదమ్మ పట్టుచీరతో పందిట్లో కుర్చీపై కూర్చుని సన్నాయి విద్వాంసులు ఆలపిస్తున్న నారాయణతీర్థులవారి తరంగాలు, అన్నమాచార్య కీర్తనలు తన్మయంగా ఆలకిస్తున్నారు. బంధుమిత్రులు వచ్చి ఆమెను పలకరిస్తున్నారు. పరుగెత్తుతూ ఆడుకొంటున్న పిల్లలను పిలిచి, వారిచేత చిన్ని కృష్ణునిపై పాటలు పాడించి, తీపి లడ్లు ఇచ్చిపంపారు. రాధా కృష్ణుల వేషాలలో ఉన్న గీతా వంశీ కూడా పరుగున వచ్చి నాయనమ్మ ఇస్తున్న లడ్డూలను తీసుకొని పిల్లలతో ఆటలలో నిమగ్నులయ్యారు. బంధువులు ఊళ్ళో స్నేహితులు విందు భోజనాలు చేసి, నీలిమ యిచ్చిన పండ్లు, తంబూలాలు తీసికొని యిళ్ళకు వెళ్ళిపోయారు.

రెండు రోజులనుండి పనులతోబాగా అలిసిపోయిన ఆ యింటివారు, నౌకర్లు నిద్రకుపక్రమించారు. యశోదమ్మకు నిద్ర పట్టలేదు. ఆమె మనస్సంతా భాగవతంలోని కృష్ణునిపై లగ్నమైనది. ఆ పద్యాలు, ఘట్టాలు జ్ఞాపకం చేసుకొంటుంటే చిన్న కునుకు పట్టింది. గడియారం పది గంటలు కొట్టింది. వంటింట్లోనుంచి ధభేల్‌మని గిన్నెపడిన శబ్దం విని, లేచి ప్రక్కగదిలో నిద్రిస్తున్న వంటావిడ సుందరమ్మను పిలిచినా, ఆమె మంచినిద్రలో వుండి లేవలేదు. యశోదమ్మే మెల్లగా లేచి వంటింటి తలుపులు తీయగానే, అక్కడి దృశ్యంచూసి, నిశ్చేష్టురాలై అలాగే నిలబడి పోయారు. దీపం వెలుతురులో ఒక బక్కచిక్కిన పిల్లవాడు గోడవారగా బిక్కమొగంతో నిలబడి ఉన్నాడు. ఏడెనిమిదేళ్ళుంటాయి. గచ్చుమీద పాయసం నేలపాలైంది. ఆమెకు నోటమాట రాక అలా చూస్తుండగానే, చటుక్కున ఏదోవిషయం స్ఫురించినట్లుగా ముఖంలో చిన్న నవ్వు మెరిసింది. మనోనేత్రాలకు రేపల్లెలోని వెన్నదొంగ కనిపించినట్లున్నాడు. కసేపటికి తెలివి తెచ్చుకొని "ఎవరునువ్వు"

ఏంచేస్తున్నావిక్కడ?" అనగానే వాడు తలదించుకొని "నేను కన్నయ్యనండీ" అనగానె యశోదమ్మ కళ్ళలో ఆశ్చర్యం, ఆనందం ఎందుకో కలగాపులగంగా వెచ్చేశాయి. ఈ అలజడికి సుందరమ్మ లేచివచ్చి, వంటింట్లోకి తొంగిచూసి "అమ్మో దొంగదొంగ" అంటూ కేకలు వేయగానే ఇంట్లోనివారంతా లేచి వచ్చేశారు. ఔటుహౌసునుండి గోపి వచ్చి కాసేపు తెల్లబోయి కన్నయ్య భుజమ్మీద చేయివేసి "ఎందుకురా ఈ వేళప్పుడిక్కడికి వచ్చావు" అనగానే వాడికి ఆపుకోలేనంత దుఃఖం ముంచుకువచ్చింది "చెల్లికి, తమ్ముడికి పరమాన్నం ఎంతో ఇష్టం. అమ్మ ఎప్పుడూ చేయదనీ" ఈ మాటలు పూర్తవకుండానే వాడికి ఏడుపు ముంచుకొచ్చింది. ఆ మాటలు వింటూనే ఆ పసివాడిమీద జాలి - యశోదమ్మ కళ్ళు చెమర్చాయి. అక్కడున్నవారికేమీ అర్థంకాక గోపివైపు చూడసాగారు. అతడు పెద్దమ్మగారి ప్రక్కకి వెళ్ళి మెల్లగా చెప్పాడు "వీడు మా మామయ్య కొడుకు కన్నయ్యండీ. నిన్న సాయంత్రం మనింట్లో పండుగ గురించి విందు భోజనం గురించి చెప్పాను. తినాలని ఆశకొద్ది వచ్చినట్లున్నాడు. నేనిప్పుడే వెళ్ళి వాళ్ళమ్మను తీసుకొని వస్తాను. ఆవిడే బాగా కొట్టి బుద్ధి చెబుతుందమ్మా" అని లేవబోతుంటే, అక్కడే నిల్చుని చూస్తున్న నీలిమకు చాలాకోపం వచ్చి "ఎవరో బుద్ధి చెప్పనక్కరలేదు, నేను ఇపుడే చెబుతాను" అంటూ వాడి చెంపమీద రెండు దెబ్బలు వేసి "ఏరా! వేలెడంతలేవు, దొంగతనం నేర్చావా" అంటూ మరోదెబ్బ వేయ బోతుంటే యశోదమ్మ అడ్డుపడి "నీలిమా తొందరపడకు, ఇప్పుడికి వాడిని విడిచిపెడదాం. తెల్లవారేక వాళ్ళమ్మను పిలిపించి తగినట్లు శిక్షిద్దాం" అని గోపివైపు తిరిగి "వీడిని నీగదికి తీసికెళ్ళి, ప్రొద్దున్నే వాళ్ళవాళ్ళకు చెప్పి తీసుకురా" అని వంటామె వైపుకు తిరిగి "పసివాడు, ఆకలిమీద ఉన్నాడు. గ్లాసుడు పాలు ఇవ్వండి" అని పురమాయించి తనగదిలోకి వెళ్ళిపోయారు. అంతాకాసేపు తెల్లబోయిచూసి ఎవరిగదుల్లోకి వారు వెళ్ళారు. సుందరమ్మ "ఇంత వెధవ, మనం చూడక పోతే ఇంట్లోకి జొరబడి ఏం పట్టుకు పోయే వాడో" అని బుగ్గలు నొక్కుకుంటూ కదిలింది.

మర్నాడు ఉదయాన్నే యశోదమ్మ తన అలవాటు ప్రకారం స్నానం పూజ ముగించుకొని, హారతి గంట కొట్టగానే అందరూ వచ్చి వరుసగా నిలబడ్డారు. అందరికీ ప్రసాదాలిచ్చి, హారతి చూపించారు. గోపితో కన్నయ్యకూడా వచ్చి ప్రసాదం అందుకొన్నారు. రాత్రంతా ఏడ్చినట్టు వాడి కళ్ళు చాలా నీరసంగా వాలిపోతున్నాయి. యశోదమ్మ వాడిని దగ్గరకు పిలిచి నిన్ను ఎవరు కొట్టరులే, భయపడకుండా ఎందుకు దొంగతనం చేయాలను కొన్నావో చెప్పు" అనగానే వాడికి కాస్త ధైర్యం వచ్చి నోరు విప్పాడు. "నేనెప్పుడూ దొంగతనం చేయలేదండే మాఇంట్లో తినడానికేమీ వుండదండీ. అమ్మ తెచ్చిన అన్నం అందరూ పంచుకు తింటారండీ. నేను కామందు గారింట్లో పొలం పనులు చేస్తే, అన్నం పెడతారండీ నాకు. ఈ రోజు మా తమ్ముడికి, చెల్లెలికి పండుగ పరమాన్నం పెట్టాలనిపించిందండీ. ఇంకెప్పుడూ చేయనండీ. తప్పైపోయిందండీ - ఇంకెప్పుడూ చేయనండీ" అంటూ మళ్ళీ వెక్కివెక్కి ఏడ్వసాగాడు. మిగతా వాళ్ళంతా "దొంగ వెధవకి బుద్ధిచెప్పకుండా ఈమె యిలా ఊరుకోవడమేమిటి" అన్నట్లుగా చూడసాగారు. కాసేపటికి రాములమ్మతో పాటుగా కన్నయ్య తల్లి వచ్చింది. వచ్చి రాగానే "అమ్మగారూ ఈ తప్పు కాయండమ్మా. పసివెధవకు తెలియదు. వీడికి తండ్రిలేడమ్మా. వీడి తర్వాత నాకిద్దరు పిల్లలున్నారు. నేను వీడికి బుద్ధి చెబుతానమ్మా, వాణ్ణి కొట్టకండి" అంటూ రాగాలు తీయడం మొదలు పెట్టింది.

యశోదమ్మ అందర్నీ ఉద్దేశించి ఇలా చెప్పసాగారు "వీడు చేసింది తప్పే, కాదని అనలేము, కాని తప్పంతా వాడిదే కాదు, ఇందులో మనందరి తప్పూఉంది. ఎనిమిదేళ్ళ పిల్లవాడిచేత రోజంతా పొలంలో పనిచేయించడం ఎంతదారుణం! ఆ వయసులో ఆడుతూ పాడుతూ చదువుకొంటుంటే వాడికి ఈ బుద్ధులు పుట్టవు కదా! ఆ పరిస్థితి కలిగించినందుకు అందరమూ సిగ్గుపడాలి. వాడికి కాస్త చదువు ఉంటే మంచి చెడ్డలు తెలుస్తాయి. అందుకని కన్నయ్య మన గోపితో పాటుగా ఉండి చదువుకొంటాడు. నాలుగైదేళ్ళకు వాడుకూడా మెట్రిక్ పాసయ్యాక, ఏదైనా సాంకేతిక విద్య నేర్పిస్తే, వాడి జీవితం ఓ దారిలో పడుతుంది. అంతేకాని ఈ పసివాడిని కొట్టి, శిక్షిస్తే వాడికేమీ జరగదని నా ఉద్దేశం. మీకందరికీ సమ్మతమే ననుకొంటాను" అని కోడలువైపు తిరిగి చిరునవ్వుతో "అమ్మా, నీలిమా, బాలకృష్ణుడు మనింటికి రావాలని చిన్నిచిన్ని కృష్ణపాదాలు ముగ్గులు వేశావు కదా. ఆ వెన్న దొంగే ఈ కన్నయ్యగా నీ ఇంటికి వచ్చాడు. నీకింకో బిడ్డ దొరికాడు" అన్న మాటలకు నీలిమ వెంటనే అత్త గారి వద్దకు వచ్చి "క్షమించండత్తాయ్యా, చిన్న బిడ్డలకు తల్లినైకూడా యింతదూరం ఆలోచించలేకపోయాను" అన్నది. మాధవ తల్లి చేయి పట్టుకొని "నీ వంటి తల్లికి కొడుకునవడం నా అదృష్టం. అమ్మా, ఇప్పుడే వెళ్ళి కన్నయ్యకు కొత్త బట్టలు తెస్తాను" అంటూ లేచాడు.

రాములమ్మకూ , కన్నయ్యకూ, వాళ్ళమ్మకి కూడా వారు మాట్లాడేది సరిగా అర్థమవలేదు. తెల్లబోయి చూస్తున్న వారితో "నేనంటున్నది వీడిని మాయింట్లో వుంచితే, గోపితో పాటుగా చదువుకొంటాడు. కామందుగారిచ్చే జీతం నెలకు ఇరవై రూపాయలు నేనిస్తాను. నీవు అప్పుడప్పుడు వచ్చి, నీ కొడుకును చూసుకోవచ్చును. ఆలోచించి నీ ఉద్దేశం చెప్పు" అన్న యశోదమ్మ మాటలకు ఆడవాళ్ళిద్దరూ ఆనందం పట్టలేక, ఆమెకు మళ్ళీ మళ్ళీ దండాలు పెడుతూ "అలాగేనమ్మా, ఈ నాటినుంచీ వాడు మీపిల్లవాడే మీలాంటి దయగల తల్లులుంటే మాకిన్ని పాట్లుండవు కదా. దేవుడు మా కష్టాలు తీర్చేందుకెప్పుడూ రాడని అనుకొనేదాన్ని. కాని ఆ దేవుడే మీ రూపంలో వచ్చి, మమ్మల్ని ఆదుకొన్నాడు" అని వారిద్దరూ సెలవు తీసుకొన్నారు. గోపి, కన్నయ్య ముఖాలలో ఆనందం తళుక్కుమంది. గీత, వంశీ చప్పట్లు కొడుతూ "మనం అందరం కలిసి చక్కగా ఆదుకుందాం రండీ" అంటూ తోటలోనికి గోపి, కన్నయ్యల వెనకే నవ్వుతూ పరుగెత్తారు. ✱



14


# LIVINGSTON PEDIATRICS

## RAMALAKSHMI YERRAMILLI
## M.D., F.A.A.P.

*Child HealthCare You Can Trust*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

345 Livingston Ave.
New Brunswick, NJ 08901
(732)-246-7171

77 Brunswick Woods Dr.
East Brunswick, NJ 08816
(732)-238-6644

**Affiliated with:**
St. Peter's University Hospital
Robert Wood Johnson University Hospital

Evening, Daytime and Weekend hours available in both offices for your convenience

Over 20 Healthcare Insurance Plans accepted

Multi lingual staff
(hindi, tamil, telugu and spanish)

మినీకథ



# తొలిప్రేమ

బివి శ్రీదేవి

సాత్వికకు ఆరోజు రాత్రి అంతా నిద్ర లేదు. బలవంతంగా కళ్ళు మూసుకున్నా కంటికి కునుకులేదు. తెల్లవార్లూ ఇంక ఈ జాగారమేనా అనుకుంటూ ప్రొద్దుట జరిగిన విషయం మరొకమారు గుర్తుకు తెచ్చుకుంది. బహుశా ఇలా గుర్తుకు తెచ్చుకోవడం ఎన్నోసారో లెక్కలేదు. మామూలుగానే ఈ వేళ కూడా కాలేజీకి బయలుదేరింది. కొద్దిగా దూరమైనా నడిచి వెళ్ళొచ్చు. మధ్యలో దీపక్ ఎదురయ్యాడు. 'దీపక్' ఆపేరు వింటూనే గుండెలో ఏదో అలజడి. దీపక్‌కి తనంటే ఇష్టమని అతని పరిచయమైన కొన్ని రోజుల్లోనే కనిపెట్టేసింది. కానీ తను బయటపడలేదు. నెమ్మదిగా ఆ పరిచయం రోడ్డుప్రక్కన నడిచే దగ్గరి నుండి పార్లర్‌లో ఐస్‌క్రీమ్ తినడం వరకూ వచ్చింది. ఎన్నో కబుర్లు, ఎన్నెన్నో ఊసులు, కాలమింత త్వరగా ప్రయాణిస్తుందా, అనిపించేది. కానీ తను మాత్రం, అతనిని ఒక స్నేహితుడుగా భావిస్తున్నట్టు మాత్రమే అతనికి చెబుతుండేది. నా మనసుకు మాటలుంటే ఇది అబద్ధమని ఎలుగెత్తి అరిచేదేమో! కానీ దురదృష్టం దానికి మాటలు లేవు. మాటలు వచ్చిన నానుండి ఆ విషయం బయటకు రాదు. ఎందుకంటే నేను సగటు ఆడపిల్లను. ఈరోజు తెల్లవారి తనకళ్ళు చుట్టూ వెదుకుతున్నాయి, ఎవరికోసం వెతుకుతున్నానో, నా కళ్ళ కాటుక నడిగినా చెపుతుంది. నా కళ్ళు మెరిసాయి, దూరంగా 'దీపక్' కానీ ఆ మొహంలో ఏదో భిన్నంగా కనిపించింది. ఎవరిని చూస్తున్నా, ఎవ్వరైతే కనిపిస్తారో ఎవరిని మనసు ఎప్పుడూ స్మరిస్తుంటుందో, ఎవరి మాటలు వినాలని మనసు ఉవ్విళ్లూరుతుందో వారు నా ఎదురుగా... కూగున్నారా! అంటూ పలుకరించాడు. మాటలు రాలేదు. మనసు మూగబోయింది అంటే బహుశా ఇదేనేమో! కళ్ళతోనే పలుకరించాను. దీపక్ నేరుగా విషయానికి వచ్చేశాడు. వాళ్ళింట్లో అతనికి సంబంధాలు చూస్తున్నారంట తన గురించి చెప్పాడంట. వారి అంగీకారానికి మా కులాలు అడ్డొచ్చాయని, మనం ఈ ఊరు విడిచి దూరంగా పారిపోయి తన ప్రేమ కుటీరంలో తన విజాయితీ చాటుకుంటానని అతని మాటలు సారాంశం.

రేపు తన నిర్ణయం తెలుసుకొనడానికి వస్తానన్నాడు. తను రేపు సరే అంటే ఈ కులాలకు, మతాలకి మనుషుల స్వార్థానికి, అమ్మ, నాన్నలకు దూరంగా...వెళ్ళిపోతుంది. ఆ చివరి పదాలు గుర్తుకు వచ్చేసరికి మనసు ఒక్కసారి బాధగా మూల్గింది. అమ్మ నాన్నలకు పెళ్ళైన పదిహేను సంవత్సరాల తరువాత కలిగిన ఏకైక సంతానం కళ్ళల్లో పెట్టుకుని పెంచారు. అటువంటి అమ్మనాన్నలకు దూరంగానా తను వెళ్ళిపోలుముకుంది! తను ఎమ్మెస్సీ చదువుతున్నా ఇప్పటికీ తనను చిన్నిపాపాయిలాగే కనిపిస్తానేమో! ఇంకా గోరుముద్దలు తినిపిస్తుంది.

అమ్మ గొప్పతనం గుర్తించడం సాధ్యమా! ఎదురింట్లో నుంచి పాప గుక్కపట్టి ఏడుస్తోంది. ఎదురింట్లో మహేశ్వరి వాళ్ళు ఈ మధ్యనే మూడునెలల కిందట దిగారు. ఒక సంవత్సరం పాప. తన ఈడే అయినా త్వరగా పెళ్ళైపోయింది. బహుశా మహేశ్వరి రోజూ రాత్రి 3, 4 గంటల మినహా నిద్రపోదేమో! ఎప్పుడూ ఆ పాపను వారిస్తూనే ఉంటుంది. అయినా రాత్రిళ్ళుతన పాప నిద్రపోదని, ఏ పీడ కలలు వస్తున్నాయో ఏమిటో అని బెంగపడుతుంది. కానీ ఏరోజు తను సుఖంగా నిద్రపోలేదని ఆలోచించదు. అదేనేమో అమ్మ గొప్పతనం. ఎప్పుడు తెల్లవారిందో ఏమో! అమ్మ తన గదిలోకి కాఫీ తెచ్చింది. రాత్రంతా నిద్రలేక కళ్ళు ఎర్రగా మారి భగభగ మండుతున్నాయి. అంతే అప్పడే అమ్మ తడిగుడ్డ తెచ్చి తలమీద పెట్టి దిష్టితీసి బయటకు వెళ్ళబోతూ, నిన్ను విడిచి, నేనెక్కడికీ వెళ్ళనమ్మా, నీ మనసు నొప్పించనమ్మా, నీ ప్రేమ నాకు కావాలి, వేరెవరి ప్రేమ అక్కరలేదు. అంటున్న నా మాటలు విన్నదేమో! చిట్టితల్లి ఏం కలకన్నదో ఏమో! కలలో కూడా నన్ను వదిలి వెళ్ళలేదు అని ముద్దుగా విసుక్కుంటూ ఉంటే, పావురాయిని గాలిలోకి స్వేచ్ఛగా వదిలిపెట్టాక దాని హృదయంతో పోటీపడుతూ నా మనస్సు కూడా ఆనంద శిఖరాలలోకి ఎగిరింది, 'దీపక్' జ్ఞాపకాలకు దూరంగా.

# మెఱుపులు : యువతరం ఘనతరం

- వేమూరి వేంకట రామనాథం, Piscataway, NJ

కావాలి, అని గదా నిరంతరం పెద్దలు కోరేవరం! అది యెంతగా లభిస్తే మన జాతి సంస్కృతి, కీర్తి అంతగా స్థావరం అవుతాయి.

ఈ వాక్యాలలో నేను కల్పించిన నవ్యత ఏమీలేదు. ప్రతి తల్లి, తండ్రి తన బిడ్డలతరం తమకన్న యశస్సంపన్నంగా ఉండాలని కోరుకుంటూనే ఉంటారు. ఇలా ఒక సంఘంలోని అందఱు తల్లితండ్రులు ఆశిస్తే ఆ ఆశయానికి బలం చేకూరుతుంది. అయితే సాముదాయికంగా మనం ప్రస్తావించేప్పుడు కొన్ని ప్రత్యేకవిషయాలు రేకెత్తుతాయి. అలాంటివి స్పృశించటమే యీ వ్యాసం ఉద్దేశ్యం.

ఇటీవల మన తెలుగుసమితి వారిలో యువతరాన్ని గూర్చిన చింతన ఎక్కువగా కనపడుతోంది. యువకులను, యువతులను సభానిర్వాహకులుగా నియమించటం, యువతరం వారికి గుర్తింపుగా జ్ఞాపికలు ఈయటం, యువకుల ప్రత్యేక సమాఖ్యలు ఏర్పరచటం మనం గమనిస్తున్నాము. ఇవన్నీ ప్రశంసనీయములైన చర్యలే. అయితే ఇంతకుమించిన అంతరార్థం ఉంది యువతరం ఘనతరం కావాలనటంలో.

అసలు మనం, మన తెలుగుసమితి యీ యువతర-ప్రక్రియలు ఎందుకు చేపట్టాలి? దేశంలో - ఇండియాగాని, అమెరికా గాని- యువతరం వారు పెరిగి పెద్దలై, వివిధరంగాలలో ప్రజ్ఞ, పేరుగాంచటం సహజంగానే-సాధారణంగా-జరుగుతూ ఉంటుంది. ఇదే అసంభవం అయితే మనం ప్రపంచంలో వృద్ధిచెందుతున్న ప్రగతిని చూడలేము. మన యువతరంకూడల ఈదేశంలోని యువతరంతోపాటు వృద్ధిచెందుతారు, ప్రజ్ఞావంతులవుతారు, కీర్తి సంపాదిస్తారు. ఇది ప్రకృతిధర్మం.

ఇక మనము, మన సమితివారికోసం చేయవలసినది యేమిటి? ఇదీ మన ప్రత్యేకసమస్య. ఈ సందర్భంలో సంస్కృతిలో ఒక భాగమైన 'ఉప సంస్కృతి' (సబ్ కల్చర్) ని గుఱించి మనం ఆలోచించాలి. ప్రపంచప్రజలలో భారతీయులెలా ఒక ప్రత్యేక సంస్కృతిగల సమాజమో, భారతీయులలో తెలుగు వారెలా ఒక ప్రత్యేక సాంస్కృతిక సమాజమో, అమెరికాలోని యువజనంలో "మన" యువతరం కూడ ఒక ప్రత్యేక "ఉపసంస్కృతి" గల సమాజం. దీనికి గల స్పష్టమైన లేక విభిన్నమైన స్వభావలక్షణాలను నిలపటం, ఆ దృష్ట్యా ప్రగతిని, అభివృద్ధిని వారు సంపాదించుకొనేట్లు చేయటం, 'మన' ఉద్దేశ్యం. ఇదే కాకపోతే, మనసంఘం వారికోసం ప్రత్యేకంగా ఏమిచేయాలి? మిగత యువతరంలో కలిసిపోయి వారుకూడ "సాధారణ" (జనరల్) ప్రగతిని పొందుతారు.

ఈ తర్కం నిశ్చయంగా అవగాహన చేసుకుంటేగాని, మనం 'సంఘం' గా మన యువతరానికి ప్రత్యేకంగా ఏమేమి చేయవలెను, అన్న ప్రశ్నలు ఫలవంతంగా చర్చించలేము.

ఇక్కడ ప్రధానంగా అంతర్గతమయిన అంశం ఏమంటే: మన (తెలుగు) "ఉపసంస్కృతి" పథంలో వారికి కొంతమార్గం చూపాలి అన్న ఆతురత. 'ఆ......అది వారికి ఎందుకు, అమెరికాలో ఉన్నవారికి' అని అనుకునే 'మన' తరంవారు ప్రత్యేకంగా మన యువతరానికి ఏమిచేసినా చేయకపోయినా నిరర్థకవ్యాసంగమే. 'ఆ.... అది మాకెందుకు' అని మన యువతరం వారు దృఢంగా అనుకుంటే కూడ, మన ప్రచయత్నాలు నిరర్థకములే. (ఏదో సరదాగా పీట్జా తిని నలుగురు కలిసి ఆనందిస్తారు, అంతే!)

మన ఉపసంస్కృతిలోని విశిష్ట-అంశాలు ఏమిటో, అవిసరిగా గ్రహించటం తమ భావి జీవనమార్గంలో ఎంత ప్రయోజనకరమో, మన యువతరం వారికి ఆకళింపుచేయటం మన తరం వారి ప్రథమకర్తవ్యం.

సరే, మన ప్రత్యేకతలు- మన ఉపసంస్కృతి యొక్క ప్రత్యేకతలు- ఏవి? పెద్ద పట్టికకాదు గాని, ప్రధానమైనవి మన భాష, మన సంగీతము, మన నృత్యము, మన సారస్వతము, మన పూర్వికులచరిత్ర, మన చారిత్రిక విశిష్టతలు, మన భూగోళ ప్రత్యేకతలు, మన నాయకుల-వెనుకటివారివి, ముఖ్యంగా, శీలసంపదలు, మన సంప్రదాయాలు, మన పండుగలు, ఇలాంటివి 'మనకు' ఇతర ప్రజాసముదాయాలకన్న ప్రత్యేకత గలవి- భారతదేశ దృష్ట్యా కూడ, ప్రపంచదృష్ట్యానే కాక. ఈ ఉపసాంస్కృతిక విశేషాలను ఎంతవఱకు మన యువతరం వారికి మనం అందించగలం అన్నది ప్రధానమైన ప్రశ్న.

ఈ వ్యాసం ముందుకుపోయే తరుణంలో మనం స్ఫుటంగా గమనించ వలసిన చర్చావిభాగాలు ఈ క్రిందివిధంగా ఉన్నాయని గుర్తు ఉంచుకోవాలి!

ఒకటి, యువతరం వారికి సరిగా తెలిసియో, తెలియకో, ఈ ఉపసాంస్కృతిక విషయాలపైన దృష్టి మళ్ళకపోతే, దానిని మళ్ళించటానికి మనతరం వారు ఏం చేయాలి? మనం పన్నే పథకాలలో కొందరైనా యువతరంవారు ఇముడుతారు, క్రమంగా ఆ సంఖ్య స్వయంవృద్ధిని పొందవచ్చు. కనీసం, ఎందఱు మన శ్రమకు అందినా అదీచాలు అని మనం తలచవచ్చును.

రెండు, మన పథకాలు - నా దృష్టిలో - ప్రధానంగా ఈ క్రింది విభాగాలలో ఉండవచ్చును, కనీసం మొదటిమెట్టుగా : భాష, సారస్వతం సంగీతం, నృత్యం, చరిత్ర.

భాష: తెలుగు వ్రాయటం, చదవటం, మాట్లాడటం గుఱించి నేను ఇదివఱకే అప్పుడప్పుడు వ్రాస్తూ వచ్చాను (ఉ "తెలుగు, తెలుగు, తెలుగు," తెలుగుజ్యోతి........). ప్రస్తుతం కొన్ని 'విద్యాలయాలు' వెలసినవని నాకెంతో సంతోషంగా ఉంది. మన యువతరంవారిని- అంతకన్న ముఖ్యంగా 'బాల' వయస్కులను ఎందఱను ఈ చదువుకు ఆకర్షిస్తే అంత ఎక్కువగా వారి ఉపసాంస్కృతిక భావి కాంతివంతంగా ఉంటుంది. అయితే వారిలో 'ఆతురత' కలుగజేయవలసిన బాధ్యత మనతరం వారిపై ఉంది. ఈ అమెరికా జిగజిగలో ఆ పిల్లలకు ఇది స్వయంవిదితంగా ఉండదు.

సారస్వతం: ఇక్కడ యువతరం అన్నపదానికి నిర్వచనం ఆలోచించాలి. కొందఱు బాలబాలికలు ఇప్పటికే ఇంగ్లీషులో చిన్నచిన్న కథలు మొ. వ్రాస్తున్నారు. నిజానికి యువకవయస్సులో ఉన్నవారెందరో యీ కార్యక్రమాల వలన ప్రయోజనం పొందుతారు. మా "సారస్వత సమూహం" ఒక చక్కని ఉదాహరణ.

వారి ఉపసాంస్కృతిక భావి కాంతివంతంగా ఉంటుంది. అయితే వారిలో 'ఆతురత' కలుగజేయవలసిన బాధ్యత మనతరం వారిపై ఉంది. ఈ అమెరికా జిగజిగలో ఆ పిల్లలకు ఇది స్వయంవిదితంగా ఉండదు.

సారస్వతం: ఇక్కడ యువతరం అన్నపదానికి నిర్వచనం ఆలోచించాలి. కొందఱు బాలబాలికలు ఇప్పటికే ఇంగ్లీషులో చిన్నచిన్న కథలు మొ. వ్రాస్తున్నారు. నిజానికి యువకవయస్సులో ఉన్నవారెందఱో యీ కార్యక్రమాల వలన ప్రయోజనం పొందుతారు. మా "సారస్వత సమూహం" ఒక చక్కని ఉదాహరణ.

సంగీతం, నృత్యం: చిన్నపిల్లలు, యువతరం వారు చాలమంది యీ కళలలో ప్రవేశిస్తున్నారు, చక్కని సామర్థ్యం సంపాదిస్తున్నారు. ఇది ఎంతో ప్రశంసమీయమైన విషయం. మఱొక అవసరం ఉంది, నా దృష్టిలో. వీరికి ఈ విద్యలు నేర్పేవారు (గురువులు) ఏ నెలకొకసారియో ఒక ("సెమినార్") సదస్సు వంటిది నిర్వహించి, యీ కళాప్రయోగాల వెనుకనున్న "ఆత్మ" ను గూర్చి చర్చలు జరిపితే బాగుంటుంది. త్రిమూర్తులెవరు, కూచిపూడికి, భరతనాట్యానికి భేదం ఏమిటి, మన నృత్యాలకు మాతృకలయిన పూర్వగాథలేమిటి, శివుడు, కృష్ణుడు, లక్ష్మి, సరస్వతి, యేవిధములైన హావభావాలకు చిహ్నాలు- ఇలాంటి విషయాల మీది చిన్నచిన్న చర్చలు సాగిస్తే బాగుటుంది. అయితే యీ గురువులు తమసమయం కొంతగా ఈ విధమైన "సంపాదనలేని" పథకానికి వినియోగించాలి.

చరిత్ర: తెలుగుల చరిత్రను, అందులోని ప్రధానలక్షణాలను, కీర్తి పతాకాలను, ఏ తెలుగు జిల్లాలలో ఏపూర్వచక్రవర్తులుండేవారో, ఎవరు ఏయే కళలను పోషించారో- ఇలాంటి వివరాలు తెలియచేయగల సమావేశాలు కూడ పెట్టాలి. నిజానికి మనతరం వారు కూడ చాలమంది యీ సభలవలన తెలియని విషయాలు తెలిసికొన్న వారవుతారు

వీటినన్నింటిని మించిన బాధ్యత ఒకటి మనతరం మీద ఉంది. నేటి యువతరం క్రమంగా మనతరంలాగా- వయసులో, ఆలోచనల చ్ఛటంలో, ఆదుర్దా ఆరాటాలలో- పరిణమిస్తుంది, అన్న నగ్నసత్యం, భౌతిక వాస్తవికత, కాలపురుషుని నిరవధిక చమత్కారం, వారికి ఒంటపట్టేట్లు చేయాలి. ఇది అన్నివిధాల "ఉభయకుశలోపరి," కాని నేను వ్రాసినంత సులభం కాదు. నదిలో దిగితేకాని దాని లోతు తెలియదు, ప్రక్కవారు ఎంతగొణిగినా.

చివరిమాట. అబ్బో, యిన్ని పథకాలా, యెవరు నిర్వహిచగలరు; ఏవో కటి రెండు ప్రారంభసభలు, "తెలుగు జ్యోతి" లో మధ్యమధ్య "యువతరం" అంటూ వ్రాయటం తప్ప, ఆపై "అంతే సంగతులు" అని మీరు అంటే అనవచ్చును. అదే నిజంఅయితే మనతరంకన్న మన యువతరం ఘనతరం ఎలా అవుతుంది? అమెరికాలో వారి బ్రదుకు వారు బ్రదుకుతారు, సంపాదిచుకుంటూ, కార్లు నడుపుకుంటూ. కాని తెలుగు సమాజంగానో? ఇదిగదా మన తెలుగు సమితి పరిశీలించవలసిన విషయం! వారి ఉపసంస్కృతి- మనతరం వారి ఉపసంస్కృతిలో ఉద్భవించిన వారి భావి ఉపసంస్కృతి- గుఱించి ఆలోచించటం సహజము, అవసరము, అనుకొన్న మనతరం వారు ఈ విషయం అతిజాగ్రత్తగా పరిగణించాలి.

ఒక షరా: "మనతరం" అంటే మనం "యువతరం"గా ఎవరిని గణిస్తున్నామో వారికంటె పెద్దవారి తరం అన్నమాట............

# అమెరికా తెలుగు సామెతలు

- లీల, పోర్ట్ వాషింగ్టన్

1. కాల్ లో ఉన్న వాళ్ళు ఎవరయినా సరే గుడికి వెలితే, చూపు పూజారి మీదా మనసు బీపరు వైపు ఉండక తప్పదు గదా! (చిత్తం శివుని మీద భక్తి చెప్పులమీద).

2. వర్కు లేక ఖరీగా ఉన్నాడని గుడిలో ప్రసాదం పంచమంటే పరిచయం ఉన్న వాళ్ళకి పదిలంగా పంచి, చివరచ్చిన వాళ్ళకి చేతులు చూపాడట! (ఇష్తుళ్ళు ఎత్తమంటే జనాభా లెక్కలు వేసినట్లు)

3. గ్రీన్ కార్డ్ వచ్చే అవకాశం ఉన్నదని తెలిస్తే గవర్నర్ అయినా సరే కాన్సిలేట్ కటకటాలు పట్టుకొని వేలాడక మానడు గదా! (వసుదేవుడంతడి వాడు గాడిద కాళ్ళు పట్టు కొన్నట్లు)

4. లాంగ్ వీకెండ్ ఇంకో వారంలో వస్తుందనగానే, వెకేషన్‌లో వెళతాం గదాని ఇల్లంతా సర్ది, ఫ్రిజ్ క్లీన్ చేసి ఆపేశాను, తిరి వచ్చేవరకు కుకింగ్ కుదరంతే! (ఆడ పెత్తనం తంబల దొరతనం)

5. పరంధామం పర్‌ఫెక్టుగా డ్రయివ్ చేస్తాను గదా అని, ఫుల్‌గా డ్రింక్ చేసి కాప్స్‌కు దొరికిపోయి ఖంగు తిన్నాడట! (తప్పతాగి కులం మరచి నట్లు).

6. ఎన్నేళ్ళు అమెరికాలో ఉన్నా ఆంధ్రుల జిహ్వాచాపల్యం ఇంకి పోదు గదా! (ఇంగువ కట్టిన బట్ట వాసన ఎక్కడ పోతుంది అన్నట్లు)

7. అమెరికాలో అమ్మాయి నీట్‌నేస్ తెలుసుకోవాలి అంటే తను డ్రయివ్ చేసే కారు చూచి కనిపెట్టవచ్చు! (యిల్లు చూసి ఇల్లాలిని చూడమన్నట్లు).

8. హీటింగ్ ఎక్కువ అయితే పిల్లలతో చిరాకు, తక్కువ అయితే పేరెంట్స్‌తో పరాకు! (ఎక్కడి దరువు అక్కడ వేయాలన్నట్లు)

9. ఇల్లీగల్సు ఎంత తక్కువ పేమెంట్స్ కైనా వర్కు చేయక తప్పదు కదా! (తల్లి లేకపోతే తలవారిల్లే పుట్టిళ్ళు అన్నట్లు)

10. లంచి తిని బైవన్ గెట్ వన్ సేల్ పేపరు కారులో వేసుకెళ్ళినమ్మకి రాత్రి డిన్నర్ ఏర్పాటు ధ్యాస రాలేదట! (చద్దిఅన్నం తిన్నమ్మ, మొగుడి ఆకలి ఎరుగదన్నట్లు)

11. అమెరికాలో ఆదాయానికి అంతం లేదు, ఫుడ్‌వైరైటీస్‌కు ఫులిస్టాప్ ఉండదు! (ఆశకు అంతం లేదు తిండికి మితం లేదు అన్నట్లు)

12. కలర్ తక్కువయినా మనీ ముఖ్యం అని మేనకోడల్ని మేరేజి చేసుకొని, అమెరికా అవకాశం రాగానే బ్లాక్ బోర్ అని డైవోర్స్ ఇచ్చి నీగ్రో అమ్మాయిని నీట్‌గా చేపట్టాడట! (తా వలచింది రంభ, తా మునిగింది గంగ అన్నట్లు)

13. సిటీ బ్యాంక్‌లో జాబు చిరాకని మానేసి బేబి సిట్టరే బెస్ట్ అనుకోవడం! (బుద్ధి భూమి ఏలమంటే గీత గాడిదలు కాస్తానన్నట్లు)

14. ఆంధ్రాలో ఆవుని గోమాత అని ఆరాధిస్తే, గుడ్ ఫుడ్ అని అమెరికాలో ఆరగిస్తున్నారు! (లోకోభిన్న రుచి అన్నట్లు)

15. విజిటర్ వీసాలో ఉన్న వినోద్‌ని ఇల్లీగల్‌గా ఉన్న ఇందు పెళ్ళి చేసుకొన్నట్లు! (ఆ ఇంటికి తలుపు లేదు, ఈ ఇంటికి గడపా లేదన్నట్లు)

***

18


# All Smiles

General, Cosmetic & Implant Dentistry

VISHALI NANDIWADA, D.M.D.
High Quality Personalized Care

**Hours by Appointment**
24 Plaza 9, Englishtown, NJ 07726
(732) 431-2622

Lakshmi Nandiwada M.D.,F.A.A.P
Board Certified in Pediatrics

**Pediatrics and Adolescent Medicine**

24 Plaza 9, Englishtown, NJ 07726
**(732) 431-0505**

Office hours by appointment
Most Insurances Accepted

Prem A. Nandiwada M.D.,M.S.
Board Certified in Internal Medicine
Gastroenterology

24 Plaza 9, Englishtown, NJ 07726
**(732) 625-0210**
267 Hobart Street, Perth Amboy, NJ 08861
200 Perrine Road, Suite 227, Old Bridge, NJ 08857

Participation in most local hospitals
Office hours by appointment
Most Insurances Accepted

## గరికపోచ

సన్నసన్నని గరికలం
చిన్న చిన్నగ ఉండెదం

చివురులాగ తాకెదం
చిరుగాలితొ ఆడెదం

పృథివినంటి మెదిలెదం
ప్రణతులెపుడు చేసెదం.

పచ్చపచ్చగ మెరిసెదం
చిన్నిపూలతో విరిసెదం

ప్రక్కప్రక్కన పెరిగెదం
పోచలాగ ఎదిగెదం
ఊగులాడుచుండెదం
కాలిక్రింద నలిగినా
తలలు ఎత్తి నిలిచెదం
కలసి కట్టుగ మెలగెదం

చిట్టిచీమ, చిన్నిపురుగు
కౌజుపిట్ట, కందిరీగ
అన్ని ఒకటె మాకు చూడ
లేదు ఎదలొ ఏమి తేడా
గంతులేయు
పరుగుతీయు శశముతోడ

పాటపాడు పికముతోడ
నలిపివేయు మనిషి తోడ
చితుకకొట్టు మరల తోడ
చూపుచుందుము ఒకటె భావం
లోన ఉండదు ఏమి కోపం

తరువునుండి రాలు ఆకు
నింగి కురియు మంచుపూలు
కదలియాడు అంచభామ
పరుగుతీయు దుప్పిలేడి
కవిత వ్రాయు కొంటెభామ
కబురులాడ మాతో ఎపుడు

ప్రకృతిమాత ఒడినియుంచి
జోలపాడి నిదురపుచ్చ
హాయిగాను పవ్వళించి
తేలిపోయు కలలలోన.

నీటిబొట్టు చిలుకరించి
నింగి మమ్ము పలుకరించు
ఎండ తాను కాయుచుండి
యినుడు కూడ కరుణ చూపు
సన్నగాలి పాటపాడి
గళము మాతొ కలుపుచుండు

అణగిమణగి అవనిపైన
అతిశయమ్ము లేకయుండి
అందమెపుడు చూపగలము
విందులెన్నొ చేయగలము.

శిశిరమందు
ఆకురాలు కాలమందు
రంగురంగు ఆకులెన్నొ
రమ్యమైన తీరుచూపి
పైనవ్రాలి ప్రేమ చూపు
వడలు అంత వణకిపోవు
మంచుకురియు కాలమందు
తేలికైన మంచుపూలు
చల్లగాను తెల్లగాను
మోముపైన విరియుచుండు
మమ్ము తాము కప్పుచుండు

తరువులన్నీ చిగురువేయ
మంచుకరిగి ఝురులుకాగ
జగతి అంత పొంగిపోవ
కలలనుండి లేచిమరల
నవ్వుతోడ నాట్యమాడి
వన్నెతోను వెలుగుచుండి

పుడమి అంత మురిసిపోవ
మెండుగాను నిండుగాను
పచ్చగాను మెత్తగాను
కనులకింపు చేతుమెపుడు
మదికి హాయి నిత్తుమెపుడు

ఎండకెండి వానతడిసి
చలికివణకి, గాలికూగి
గర్వమెపుడు చూపబోక
వినయమెంతొ చూపుచుండి
బ్రతుకు నిచ్చిన స్వామికెపుడు
మనసులోన పొగడుచుండి
ప్రక్కనున్న పరకతోడ
కరము కలిపి గళము కలిపి
ఆటలాడి పాగపాడి
మసలు చుందుము పుడమిమీద
గరికగాను గరిమచూపి
పరకగాను పటిమచూపి
పరకగాను పటిమచూపి.

సుప్రభ,

---

*Officially launched in December 2000 at Ravindra Bharati, Hyderabad by poet laureate Dr. C. Narayana Reddy*




Selected songs from "Tuhina Kanaalu" are available in 3 audio tapes/CD's:

Venu Ravaalu
Smt. Vedavathi Prabhakar Rao

Harivillu
Smt. S. Janaki
B.V. Balasai

Pranava Nadaalu
Sri. G.V. Prabhakar

*http://www.pranavamusic.com*

*Contact: (304) 267-8382 / e-mail: eyyunni@yahoo.com*

---

# రోదసిలో ఉత్పాతాలు - అంతర్జాతీయ న్యాయ సూత్రాలు

- డా. టి. విజయచంద్ర, వరంగల్

ప్రళయం ఎటునించి?

భూమి పుట్టి ఒక్క సంవత్సరం అయిందనుకుంటే, ఈ గోళంపై మానవుడి అవతరణ, నాగరికతా వికాసం అంతా కలిపి, ఆ సంవత్సరం ఆఖరి ఒకటిన్నర నిమిషం కూడా లెక్కకురాదు. ఇంత చిట్టచివర అవతరించిన మానవుడు ఎన్నో అద్భుతాలు సాధించినా, మొట్టమొదటికే ఎసరు తెచ్చే మార్గంలో పయనిస్తున్నాడు. తనకు తానై ప్రళయం సృష్టించుకుంటున్నాడు.

భూగోళ చరిత్రలో ఒకప్పుడు రాకాసి జంతువుల ఆధిపత్యం ఉండేది. 6 1/2 కోట్ల సంవత్సరాల పూర్వం, ఆ జంతు సంతతి యావత్తు హఠాత్తుగా అంతరించి పోయింది. దీనికి కారణం ఏదో పెద్ద శిలాఖండం రోదసిలో పయనిస్తూ, భూగోళాన్ని ఢీకొనడం కావచ్చని ఖగోళ శాస్త్రజ్ఞులు చెప్తుంటారు. అదో పురాతన ప్రళయం. సూర్యగోళంలో ప్రతి 11 సంవత్సారాలకు బ్రహ్మాండమైన అయస్కాంత తుఫానులు చెలరేగుతుంటాయి. వీటివల్ల రేడియో తరంగాలు ప్రభావితం కావటం తప్ప, భూమికి ఎలాంటి ముప్పు ఉండదు. దీన్ని కూడా నేటి ఉపగ్రహప్రసారాల ద్వారా కనిష్ఠస్థాయిలో నియంత్రించుకోగల్గుతున్నాం.

భూచరిత్రలో అప్పుడప్పుడు హిమప్రళయాలు సంభవిస్తూవచ్చాయి. అలాంటిది 16 లక్షల సంవత్సరాల క్రిందట వచ్చింది; అప్పటినుండి హిమ ప్రళయాలు కొంత వ్యవధిలో పునరావృత్తమవుతూ వస్తున్నాయి. వీటివల్ల ధ్రువాలనుండి మంచు భూమధ్యరేఖ వైపు కొంతదూరం వరకు విస్తరిస్తుంది. రెండు హిమప్రళయాలకు మధ్యావధి జీవకోటికి అనుకూలమైంది. గత 2 1/2 లక్షల సంవత్సరాల్లో, రెండు సార్లు హిమ ప్రళయం సంభవించింది. వీటిలో రెండవది పదివేల సంవత్సరాల క్రితం ముగిసింది అంటే, గత 10 వేల సంవత్సరాలు వెచ్చని యుగం అన్నమాట. మానవ నాగరికతా వికాసం ఈ యుగంతో ఏకీభవించటం గమనార్హం. ఈ పరిస్థితి కొన్ని వేల సంవత్సరాలు కొనసాగి, మరో హిమయుగం అవతరించే అవకాశం ఉంది.

భూ వాతావరణం నిరంతర పరిణామశీలమైంది. స్వల్పమైన ఒడిదుడుకులకే సున్నితంగా స్పందిస్తుంది. నేటి మానవుడి చేష్టలు ఈ ఒడుదుడుకులకు ఆజ్యం పోస్తున్నాయి. పలువిధాలైన ఇంధనాల దహనక్రియ, అడవుల నిర్మూలన, జలకాలుష్యం, వాయు కాలుష్యం మొదలైన ఎన్నింటి వల్లనో, ప్రకృతితో చెలగాటమాడుతూ, నేటి మానవుడు, శీతోష్ణస్థితికి తీవ్రంగా విఘాతం కల్గిస్తున్నాడు. వైజ్ఞానిక సాంకేతిక ప్రగతితో పాటు, భూవాతావరణం దిగజారిపోవటం హద్దులు మీరుతోంది. ప్రకృతి శక్తులకన్న మిన్నగా మానవ చేష్టలే ప్రళయానికి పునాదులు వేస్తున్నాయి.

జ్యోతిష్కుల ప్రలాపాలు - అంతరిక్ష ప్రమాదాలు:

యూరప్ పశ్చిమాసియాలలో ప్రళయం రాబోతోందని జోస్యం చెప్పడం, క్రైస్తవ సమాజమంతా గగ్గోలు చెందడం ఎన్నోసార్లు జరిగింది. 1186లో గ్రహకూటమి అంటూ పెద్ద అలజడి రేగిందికానీ ఏమీ కాలేదు. 1843లో సైతం మిల్లర్ అనే బ్రిటిష్ జ్యోతిష్కుడు ప్రళయం అంటూ చాల పెద్దసంచలనం సృష్టించాడు. 20వ శతాబ్దంలో కూడా (మనదేశంతో సహా) అష్టగ్రహకూటమి అనీ, తోకచుక్కలనీ, తప్పుడు ప్రచారాలు ఎన్నో చూశాం. అయితే వాస్తవంగా అంతరిక్షం నుండి ఎలాటి ప్రమాదాలకు ఆస్కారం ఉంది? - ఆలోచించాలి.

తోక చుక్కలు భూగోళాన్ని ఢీకొనే అవకాశం చాలా తక్కువ. ఒక వేళ ఢీకొన్నా అంత ప్రమాదం కాదు; ప్రళయం రాదు. ఏడాదికి ఇంచుమించు 5 తోక చుక్కలు చొప్పున భూమి దరిదాపుల్లోకి వస్తున్నాయి, పోతున్నాయి. ఇక ఆస్టరాయిడ్స్ అనే శిలా ఖండ సముదాయం ఉంది. దీనిలో చిన్నవీ పెద్దవీ 5000 కు పైగా శిలా ఖండాలుంటాయి. ఈ సముదాయం అంగారక గ్రహానికి ఆవలగా సూర్యుని చుట్టూ ప్రదక్షిణం చేస్తుంటుంది. ఈ శిలా ఖండాలు ఒకోసారి అదుపుతప్పి ప్రవర్తిస్తుంటాయి. రోదసి నుండి వీటి వల్ల కలిగే ముప్పు, శిలాఖండ పరిమాణాన్ని బట్టి పెద్దగానే ఉండవచ్చు.

ఉత్తర అమెరికా అరిజోనా రాష్ట్రంలో బ్రహ్మాండమైన గొయ్యి ఒకటి నేటికీ కనపడుతుంది. వేల సంవత్సరాల క్రింద శిలా పాతం వల్ల ఇది ఏర్పడి ఉంటుందని శాస్త్రజ్ఞుల అభిప్రాయం. 1908లో సైతం సైబీరియాలో అనేకులు చూస్తుండగా వెయ్యి పిడుగుల చప్పుడుతో ఇలాటి ఉత్పాతం జరిగింది. గ్రహశకలాలు భూమ్యాకర్షణకు లోనై ఢీకొనడం అనేది నిజమైన ప్రమాదం. కాని నేటి సాంకేతిక యుగంలో అణుశక్తితో దీన్ని నివారించటం సాధ్యమే కావచ్చు.

అంతరిక్షంలో కొన్ని నక్షత్రాలు చెప్పనలవికాని శక్తితో పేలిపోతుంటాయి. కాని అనూహ్యమైన దూరాల వల్ల, అదిమన దృష్టికే రాదు. ఇక 5000 కోట్ల సంవత్సరాల తర్వాత సూర్యగోళం చప్పబడిపోతుంది. జలప్రళయాలు, అవధిలేని అంధకారం, సముద్రాలఘనీభవనం మొదలైనవి దాని పరిణామాలు. ఈలోగా మానవుడు నాశనం చెయ్యకుండా మిగిలి ఉంటే, అవే ప్రపంచానికి ఆఖరి ఘడియలు.

సూర్యుడు ఈలోగా మరో నక్షత్రంతో ఢీకొనడం అంటూ జరిగితే ఇక భూగోళానికి అస్తిత్వమే ఉండదు. కాని ఇలాంటిది జరగాలంటే 2000 కోట్ల కోట్ల సంవత్సరాలు కావాలి. కాబట్టి ఆ భయమూ లేదు. అసలు భయకారణం - చేజేతులా మనమే సృష్టించుకుంటున్న ప్రళయం. పైవన్నీ ప్రకృతి శక్తులు; వానిని ఎవరూ అడ్డగించలేరు. అణు బాంబులు, రేడియో ధార్మిక ధూళి లాంటివి మనం కొనితెచ్చుకున్నవి. అదుపు తప్పితే, వీటి వల్ల మానవ జాతి వినాశనం తప్పదు. అంతరిక్షంలో పొంచి ఉన్న ప్రమాదాల కంటే ఇదే ఎక్కువ భయంకరమైంది. ఉల్కాపాతం పాతభయమైతే, రోదసిలోని కృత్రిమ ఉపగ్రహాల పతనం కొత్త భయం. ఏదో లోపంవల్ల ఎగిరే విమానాలు జనావాసాలపై కూలిపోవటం కన్న ఈ కొత్తరకం ఉపద్రవం భయానకమైంది.

అంతరిక్షంలో అమెరికన్లు స్థాపించిన ప్రయోగశాల (స్కైలాబ్) కాలం తీరి, ఎక్కడపడుతుందో తెలియని స్థితిలో ముక్కలుగా పేలి 1979లో భూపతనమైంది. ఆంధ్రప్రదేశ్ లోని కరీంనగర్ జిల్లాలో కొన్ని శకలాలు పడవచ్చునన్న వదంతులు వ్యాపించడంతో, భయభ్రాంతులైన ప్రజలు ఊరూ వాడా వదలి పరుగులు తీయడం ఇంకా మన స్మృతిపథంలో మెదుల్తూనే ఉంది. దీనికి విపర్యయంగా - మానవ వైజ్ఞానిక సాంకేతిక ప్రగతికీ, అంతర్జాతీయ సుహృద్భావానికీ ప్రతీకగా, 15 సంవత్సరాలపాటు అనేక పరిశోధనలతో అద్భుత సేవలందించిన రష్యన్ అంతరిక్ష స్థావరం 'మీర్'ను, ఎంతో సాంకేతిక నైపుణ్యంతో, మార్చి 2001లో భూతలంపైన ఎక్కడా ఏ ఉపద్రవం జరగకుండా, నేలకూల్చారు. 1500 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతతో మండిపోతూ, భూవాతావరణంలోకి ప్రవేశించి, మిగిలిఉన్న శకలాలు పసిఫిక్ మహాసముద్రంలో నిర్ణీత స్థానంలో పతనమైనాయి. ఆకాశంలో మానవ

కళ్యాణ సాధకంగా పనిచేసిన ఈ రష్యన్ నౌక పతనం కొందరికి, ఎవరో ఆత్మీయుణ్ని కోల్పోతున్న అనుభూతి కలిగించింది.

## కాలుష్య ప్రళయం:

ఇక భూమి మీద సంభవించే భూకంపాలు, వరదలు అగ్ని పర్వత ప్రకోపాలు, ప్రభంజనాలు, పిడుగులు - ఇవన్నీ కేవలం స్థానికమైనవి. చాలవరకు తప్పించుకోగలిగినవే. కాని అణుబాంబుల కన్న భయంకరమైన కాలుష్యం కానరాకుండ ప్రళయానికి జీవకోటి సర్వనాశనానికే దారి తీస్తుంది. ఇది మానవుడి స్వయంకృతం. భూమిని, వాయు మండలాన్ని కాలుష్యమయం చేస్తున్న మానవుడు రోదసిని కూడ వదలి పెట్టడంలేదు. ఒకప్పుడు శూన్యంగా ప్రశాంతంగా ఉన్న రోదసి నేడు చెత్త చెదారంతో నిండి, భవిష్యత్తుకు ప్రమాద ఘంటికలు మ్రోగిస్తున్నది.

మానవుడు కల్పించే కాలుష్యానికి పరిహారంలేదు. ఓజోన్ పొరకు తూట్లు వెయ్యగలడే కానీ, మాట్లు వెయ్యడం అతని వశం కాదు. అగ్నిపర్వత విస్ఫోటం వల్ల ఉత్పన్నమయ్యే కార్బన్‌డయాక్సైడ్ భూగోళ ఉష్ణోగ్రత పెంచుతున్నా, అందువల్ల రేగిన సన్నని ధూళి వాతావరణాన్ని చల్లబరుస్తున్నది. అడవులు కొట్టివేస్తుంటే కార్బన్‌డయాక్సైడ్ పెరుగుతూ ప్రాణాధారమైన ఆక్సిజన్ తరిగిపోతున్నది. ఆధునిక పరిశ్రమలు అనేక రసాయనిక వాయువులతో వాయు మండలాన్ని నింపి వేస్తున్నాయి. గ్రీన్‌హౌస్ పరిణామంగా భూమండల ఉష్ణోగ్రత పెరిగి భీతావహమైన భవిష్యత్తుకు బాటలు పరుచుకుంటున్నాయి.

అంతర్జాతీయ నిపుణుల సమితి ఇటీవల విడుదల చేసిన ఒక నివేదిక- మానవుడు చేజేతుల ఎలాటి వైపరీత్యాలకు పాల్పడుతున్నాడో, ముందు ముందు ఎలాటి ముప్పు ముంచుకు రానుందో కళ్ళకు కట్టినట్టు వివరించింది. వచ్చే వంద సంవత్సరాల్లో సగటు భూ ఉష్ణోగ్రత 5 1/2 డి. సెం. హెచ్చి, తీవ్ర సమస్యలు ఎదురవుతాయి. ధ్రువ ప్రాంతాల్లో మంచు కరిగి సముద్ర మట్టం 85 సెం.మీ పెరుగుతుంది. పల్లపుదీవులు, బంగ్లాదేశ్, ఈజిప్టు వంటి దేశాలు సముద్రంలో కలిసిపోయి, వలసలు పోటెత్తుతాయి. ఎల్నినో వంటి వాతావరణ పరిస్థితులు తరుచు అనుభవంలోకి వచ్చి క్షామం, ఆకలి, రోగం విశృంఖల విహారం చేస్తాయి.

అమెరికా వంటి సంపన్న దేశాలు గ్రీన్‌హౌస్ వాయువుల నియంత్రణలో చూపుతున్న నిర్లక్ష్యం కారణంగా గత పదేళ్లలోనే అనేక ఉత్పాతాలు సంభవించాయి. వీటి వల్ల దాదాపు 27 లక్షల కోట్ల నష్టం వాటిల్లిందని అంచనా. అయిదు దశాబ్దాలుగా అమెరికా 18,610 కోట్ల టన్నులు, ఐరోపా దేశాలు 12,780 కోట్ల టన్నులు కార్బన్ డయాక్సైడ్ వదలి, పర్యావరణానికి ఎనలేని హాని కలిగించాయి. ఇండియా పాలు 1550 కోట్ల టన్నులు, యావత్ మానవాళి భవితవ్యాన్ని ప్రమాదపుటంచుల్లోకి నెట్టుతున్న సంపన్న దేశాలు బీదదేశాలకు మాత్రం నియంత్రణ గురించి శ్రీరంగ నీతులు వల్లిస్తూ, సొంత ప్రయోజనాలు కాపాడుకుంటున్నాయి. సమయం మించిపోక ముందే, అన్ని జాతులు సత్వరంగా మేల్కొని, సమైక్యంగా ఆలోచించాల్సిన విషయం ఇది. సాంకేతిక వైజ్ఞానిక ప్రగతి మనిషి సుఖసంతోషాలను పెంపొందించాలి. మానవ సంక్షేమం మంట కలపకూడదు. ఒకవైపు వికాసం సాధిస్తూ, మరోవైపు వినాశం కలిగించే విధానం ప్రగతి అనిపించుకోదు.

ఇదంతా చూస్తుంటే, ప్రకృతి శక్తుల సంతులనం ఆశిస్తూ ఆర్య ఋషులు చెప్పిన 'శాంతిప్రవచనం' మనసులో మెదలుతుంది:

ద్యాః శాంతి రంతరిక్షగ్ం శాంతిః

పృథివీ శాంతి రాపశ్శాంతి రోషధయ శ్శాంతిః

వనస్పతయ శ్శాంతిర్విశ్వేదేవాః

శాంతిర్బ్రహ్మాశాంతిః సర్వగ్ం శాంతిః

శాంతిరేవశాంతిస్సామాం శాంతిశ్శాంతిశ్శాంతిః

(ఆకాశం అంతరిక్షం, భూమి, జలం - అన్నీ శాంతికి నెలవుకావాలి. ప్రాణాధారమైన వృక్షసంతతి పెంపొందాలి. అంతటా శాంతి వెల్లివిరిసి మనకు ప్రశాంత సుఖజీవితం ప్రసాదించుగాక!)

## అంతరిక్ష సమస్య - ప్రాదుర్భావం:

రష్యన్లు 1957లో మొట్టమొదటి ఉపగ్రహం 'స్పుత్నిక్'ను రోదసిలోకి ప్రయోగించడంతో మానవేతిహాసంలో నూతన శకం ఆవిర్భవించింది. నాటినుంచి నేటివరకు ఎన్నోదేశాలు - ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలు - ఇష్టానుసారంగా ఉపగ్రహాలను రోదసిలోకి ప్రవేశ పెడుతూనే ఉన్నాయి. ఉపగ్రహాలు నేటి వైజ్ఞానిక యుగంలో ఎనలేని పాత్ర వహిస్తున్నాయనడంలో ఎలాటి సందేహంలేదు. రిమోట్ సెన్సింగ్, తుఫాన్ హెచ్చరికలు, వాతావరణ అధ్యయనం, సమాచార వ్యాప్తి, టెలివిజన్, విద్యా ఆరోగ్య సేవలు - ఇలా ఎన్నోరంగాల్లో అమూల్యమైన సేవలందిస్తున్నాయి. అమెరికా, రష్యాల్లాంటి దేశాలు అంతరిక్షంలో ప్రయోగశాలలు, స్థావరాలు నెలకొల్పి అనేక వైజ్ఞానిక పరిశోధనలు నిర్వహించాయి. వీటితోపాటు కొన్ని దేశాలు గూఢచర్యలు, యుద్ధవ్యూహాలకు కూడ రోదసిని ఉపయోగించుకుంటున్నాయి. ఏమైనా నానాటికి అంతరిక్షంలో పెరిగిపోతున్న ఉపగ్రహాల సంఖ్య ఆందోళనకరమైన ఒక కొత్త సమస్యకు శ్రీకారం చుట్టింది. పోటీలుపడి ప్రయోగించే దేశాల సంఖ్య కూడ పెరుగుతూ పోతున్నది. రోదసిలో వ్యర్థపదార్థాలు, ఉపగ్రహ శకలాలు పేరుకు పోవడం దీనివల్ల కలుగుతున్న ఒక దుష్పరిణామం. ఎవరికి వారు ఉపగ్రహం ప్రయోగించటమే తప్ప, కాలం చెల్లిన అనంతరం దాన్ని కక్ష్యనుండి తొలగించే బాధ్యత వహించటంలేదు. ఈ వ్యర్థాల పర్యవసానం గురించి ఎవరూ దృష్టి సారించటంలేదు.

## రోదసీ కాలుష్యం - సమస్య తీవ్రత

భూవాతావరణాన్ని కలుషితం చెయ్యటంతో పాటు, రోదసిలో వ్యర్థపదార్థాలు, శిథిలాలు, కక్ష్యలో తిరుగుతున్న సజీవ ఉపగ్రహాల్ని ఢీకొనే కొత్త ప్రమాదాన్ని సృష్టిస్తున్నాయి. 1970లలో అంతరిక్షంలో శకలాల సంఖ్య 2000 కాగా, అది 1990ల దశకం నాటికి 70,000కు పైగా పెరిగిపోయిందంటే సమస్య తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. తత్ఫలితంగా ఈనాడు రోదసి ఒక చెత్తకుండీగా మారిపోయింది. ఉపగ్రహాల్ని అవి ఢీకొనడమే జరిగితే అపార నష్టం వాటిల్లుతుంది. దెబ్బతిన్న ఉపగ్రహాలు కక్ష్యలు తప్పి భూపతనం అయ్యే ప్రమాదం కూడ లేకపోలేదు. ఆకాశంలో పేలిపోయిన రాకెట్లు, లోహపు ముక్కలు, ఉపగ్రహాలకు వేసే పేయింట్ పెచ్చులు, వాటి లోపలవాడే స్టైరోఫ్లోమ్ తుంపులు రోదసిలో పేరుకు పోయినాయి. ఇవి గంటకు 22 వేళ్ళ మహావేగంతో భూ ప్రదక్షిణ చేస్తుంటాయి. ఇంతటి వేగం గల ఏ చిన్న లోహపు ముక్క అయినా మహా శక్తి వంతంగా రూపొందుతుంది. 1983లో అమెరికావారి 'ఛాలెంజర్' అనే స్పేస్ షటిల్ ను 0.02 మిల్లీమీటరు పరిమాణం గల ఒక చిన్న పెయింట్ ముక్క

డీకొన్నఫలితంగా దాని కిటికీ ఒకటి పూర్తిగా దెబ్బతిని పోయింది. కంటికి కనిపించనంత నలుసు వల్లనే ఇంత జరిగితే, వేరు శకలాలు ఢీకొంటే ఏమవుతుందో ఊహించుకోవచ్చు. పైగా ఒకచోట వత్తుగా పేరుకొని ఉన్న వ్యర్థాలు రేడియో సంకేతాలకు అవరోధం కలిగించే అవకాశం కూడ ఉంది. కొన్ని పెద్ద శకలాలు భూమ్యాకర్షణ వల్ల వాతావరణంలోకి ప్రవేశించి, జనావాసాలపై పడి నష్టం కలిగించవచ్చు కూడా. 1972 నాటికే ఇలాటి సంఘటనలు 44 నమోదు కావటం గమనార్హం.

నేడు విస్తృతంగా ప్రయోగిస్తున్న రాకెట్లు, వ్యోమనౌకలు, ఉపగ్రహాలు భూవాతావరణాన్ని దిగువ చూపిన పలురకాల కాలుష్యానికి గురి చేస్తున్నవి.

1. రసాయన కాలుష్యం: పొగ దుమ్ము ధూళి కాకుండా అనేక రసాయనిక వాయువులు వెల్వడి, భూమికి 40కి.మీ ఎత్తున రక్షాకవచం లాంటి ఓజోన్ పొరను హరింపజేస్తున్నాయి.

2. జైవ కాలుష్యం: ఉపరితలంలో జీవకోటికి హాని కలిగించటంతో పాటు, రోదసిలోని జైవ కాలుష్యాన్ని భూమికి చేరవేసి, ఇక్కడి జీవకోటికి హాని కలిగించే అవకాశం ఉంది.

3. అణుధార్మిక ధూళి:అణుధర్మిక శక్తిని కొనిపోయే రాకెట్లవల్ల అత్యంత ప్రమాదకరమైన ఈ కాలుష్యం ఏర్పడుతుంది. 1986లో నిర్వహించిన ఒక సర్వేలో 48 అణుధార్మిక ఉపగ్రహాలు కక్ష్యల్లో ఉన్నట్లు తేలింది.

ఇవిగాక, అంతరిక్షంలో నిర్వహించే పరీక్షలు కూడా కాలుష్యానికి దోహదం చేస్తున్నాయి. 1950-60లో అమెరికా చేపట్టిన ఆర్గస్, స్టార్ఫిష్, వెస్ట్ ఫోర్డ్ ప్రాజెక్టులు దీనికి ఉదాహరణలు.

1930లోనే కొందరు మేధావులు, న్యాయనిపుణులు రాబోయే విపత్తును ఊహించి వాతావరణ కాలుష్యం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. 1945లో ఐక్యరాజ్యసమితి (ఐ.రా.స.) ఆవిర్భావంతో ఈ పరిస్థితులపై అధ్యయనాలు, నివారణ చర్యలు సూచించడం మొదలైంది. అంతరిక్ష శాంతియుత ఉపయోగం గురించిన ఒకకమిటీని ఐ.రా.స. నియమించింది. నేటికీ ఈ కమిటీ తన కృషి సాగిస్తూ, వాతావరణ, అంతరిక్ష కాలుష్యాల నివారణకు, నియంత్రణకు విలువైన సూచనలు చేస్తూ, జాతులను చైతన్య పరుస్తున్నది. 1959లో అంతరిక్షపరిశోధనా సమితి అంతర్జాతీయ ఖగోళ శాస్త్ర సమాఖ్య, రోదసీ కార్యకలాపాల వల్ల వాతావరణంలో కలిగే పరిణామాలపై అధ్యయనాలు ప్రకటించాయి.

## రోదసీ కాలుష్యం - అంతర్జాతీయ ఒప్పందాలు:

1957లో మొదటి ఉపగ్రహ ప్రయోగం మొదలుకొని, నేటివరకు, అంతరిక్ష కాలుష్యం నివారించడానికి, నియంత్రించడానికి దేశాలమధ్య అనేక ఒప్పందాలు జరిగాయి. వీటి పరిణామంగా కొన్ని న్యాయసూత్రాలు, ఆచరణీయ చర్యలు రూపుదిద్దుకున్నాయి. వీటిలో కొన్ని ఈ దిగువన పొందుపరచనైనది.

1. అంతరిక్ష ఒప్పందం 1967: మొట్టమొదటి ఈ అంతర్జాతీయ ఒప్పందం రోదసీ కాలుష్య నివారణ చర్యల్లో ఒక మైలురాయి. ఒప్పందం దేశాలు, తమ అంతరిక్ష కార్యకలాపాల్ని వాతావరణానికి హానికలిగించని విధంగా నిర్వహించుకోవాలని ఈ ఒప్పందం 9 వ అధికరణం నిర్దేశిస్తున్నది.

2. చంద్రమండల ఒప్పందం 1979: దీనిలోని 7 వ అధికరణం ప్రకారం, చంద్రమండల యాత్ర మరియు ఇతర గ్రహాల పరిశోధనల పరంగా, అక్కడి వాతావరణం కలుషితం కాకుండాను, భూవాతావరణ సమతౌల్యం దెబ్బతినకుండాను బాధ్యతాయుతమైన చర్యలు చేపట్టాలి. వాటి వివరాలు, అంతరిక్షంలో ప్రవేశపెట్టదలచిన అణుధార్మిక పదార్థాల వివరాలు ముందుగా ఐ.రా.స. కు తెలియపరచాలి.

3. పాక్షిక అణుపరీక్షా నిషేధ ఒప్పందం 1963: అంతరిక్షంలో అణుధార్మిక పదార్థాలు ప్రవేశ పెట్టడం పైన, అణు పరీక్షలు నిర్వహించడంపైన ఈ ఒప్పందం పాక్షిక నిషేధాలను విధించింది.

4. వ్యోమగాముల రక్షణ ఒప్పందం 1968: వ్యోమగాములకు తగు రక్షణలు కల్పించడం, దేశాలు తాము ప్రయోగించే రాకెట్లు ఉపగ్రహాల కారణంగా భూజనుల ప్రాణాలకు, ఆస్తులకు హాని కలుగకుండా చర్యలు గైకొనడం ఈ అంతర్జాతీయ ఒప్పందంలోని ముఖ్యాంశం.

5. అంతరిక్ష కార్యకలాపాల బాధ్యత ఒప్పందం 1972: ఏ దేశమైనా అంతరిక్ష కార్యకలాపాల కారణంగా, రాకెట్ ఉపగ్రహాల ప్రయోగం వల్ల, ఇంకో దేశంలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వాటిల్లితే, అట్టి చర్యలకు బాధ్యత వహిస్తూ, బాధిత దేశానికి నష్టపరిహారం చెల్లించాలని ఈ ఒప్పందం నిర్దేశిస్తున్నది.

6. పర్యావరణ పరిణామ ఒప్పందం 1977: ఇందలి 1,2, అధికరణల ప్రకారం, భాగస్వామ్య దేశాలు నిర్వహించే సైనిక, తదితర కార్యకలాపాల వల్ల అంతరిక్ష భూపర్యావరణాల్లో హానికరమైన మార్పులు కలుగకుండా చర్యలు గైకొనాలి.

## అంతర్జాతీయ ఒప్పందాలు - సమీక్ష:

రోదసిలో, భూపర్యావరణంలో కాలుష్యం నానాటికీ తీవ్ర రూపం ధరిస్తున్న నేపథ్యంలో, పై ఒప్పందాలు కాలుష్య నివారణకు నియంత్రణకు ఏమేరకు దోహదం చేస్తున్నాయో పరిశీలించి, తగు సవరణలు చేయాల్సిన సమయం ఆసన్నమైంది. ఎంతైనా ఒప్పందాలు ఒప్పందాలే. వాటికి చట్ట బలం ఉండదు. పైగా ఈ ఒప్పందాలు వాటిపై సంతకం చేసిన దేశాలకే పరిమితం అవుతాయి. ఇతర దేశాలు వీటిని విధిగా పాటించాలని లేదు. అంతరిక్ష ప్రయోగాల ద్వారా ఏర్పడే పర్యావరణ కాలుష్య నివారణకు ప్రత్యక్షంగా ఒక ఒప్పందం అంటూ లేకపోవడం పెద్దలోటు. ఈ ఒప్పందాల్లో వాడిన కొన్ని భావనలకు - ఉదాహరణకు 'హాని కారక కాలుష్యం' - నిర్దిష్టమైన నిర్వచనాలు లేకపోవటం మరోలోపం. దీనివల్ల కాలుష్య దోషానికి, ఆయాదేశాలు తమ బాధ్యతనుండి తప్పించుకోగల ఆస్కారం ఉంది. అలాగే ఆయా దేశాల అంతరిక్ష కార్యకలాపాల హద్దులపై స్థిరమైన న్యాయ సూత్రాలు నిర్ధారించనందున, ఒప్పందాల అమలులో ఎన్నో సాంకేతికమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయి. భూమి మీద హద్దులున్నట్లు అంతరిక్షంలో హద్దులు లేవు. ఒక దేశ ఉపగ్రహం మరో దేశం మీదుగా భ్రమణం చేయవచ్చు. ఇలాటి సందర్భాల్లో అన్ని దేశాలను నిబద్ధించగల నిర్దిష్టమైన న్యాయ సూత్రాలు రూపొందడం అవసరం.

## రోదసీ న్యాయసూత్రాలు - కొన్ని సూచనలు:

రోదసిలో వ్యర్థ పదార్థాలు, ఉపగ్రహ శిథిలాలు రోజు రోజుకూ పేరుకు పోతున్నాయి. అంతరిక్షకార్యకలాపాల వల్ల ఇటు పర్యావరణమూ కలుషితమవుతున్నది. ఇన్నిటినుండి భవిష్యత్తులో

కలుగనున్న విపత్తును బేరీజు వేసుకొని, మానవాళి తన మనుగడకోసం, పరిస్థితులు చేయిదాటి పోకముందే సత్వర చర్యలు చేపట్టవలసి ఉంది. ఈ దిశగా కొన్ని తక్షణ చర్యలు చేపట్టవలసి ఉంది. ఈ దిశగా కొన్ని తక్షణ చర్యలను దిగువ సూచించటం జరిగింది.

1. రోదసిలో పోగు పడిన వ్యర్థాలు శిథిలాలకు సంబంధించి ఐ.రా.స. పర్యవేక్షణలో ఒక సమగ్రమైన సర్వే నిర్వహించాలి. రోదసీ పారిశుద్ధ్య పథకానికి ఇది ఆధారం కావాలి.

2. అంతరిక్షంలో ఆయుధాల నిల్వకు, సైనిక కార్యకలాపాలకు ఏ మాత్రం ఆస్కారం లేకుండా నిలిపివేయాలి. అంతరిక్ష కార్యకలాపాలు మానవాళి అభ్యుదయానికి, శాంతియుత ప్రయోజనాలకు మాత్రమే పరిమితం చెయ్యాలి.

3. రోదసిలోకి అణుధార్మిక శక్తిని కొనిపోవడం, లేదా వాటిని అక్కడే వదలివేయడం పై కఠినమైన ఆంక్షలు విధించి, తగువిధంగా నిఘా ఏర్పాటు చేయాలి.

4. రాకెట్లు ఉపగ్రహాలు ప్రయోగించే ప్రతిదేశం విధిగా వీటికి సంబంధించిన అన్నివివరాలను బయలుపరుస్తూ ముందుగానే ఐ.రా.స. కి అంద జేయాలి.

5. ఉపగ్రహాల కాలంతీరిన వెంటనే ఆయాదేశాలు వాటిని కక్ష్య నుండి తొలగించేందుకు బాధ్యత వహిస్తూ కచ్చితమైన చర్యలు చేపట్టాలి.

6. అంతరిక్ష పరంగా ప్రపంచదేశాలన్నీ ఒక సమగ్ర అంతర్జాతీయ ఒప్పందాన్ని ఆమోదించి దానికి కట్టుబడేలాగా ఒక న్యాయ వ్యవస్థ రూపొందాలి.

7. వైజ్ఞానిక సాంకేతిక నిపుణులు, మేధావులు, న్యాయశాస్త్రకోవిదులతో కూడిన ఒక అంతర్జాతీయ రోదసీ వినియోగ సమితి నెలకొల్పాలి. పరస్పర సంబద్ధత, ఏకరూపతలేక, కొన్ని కొన్ని దేశాలకు కొన్ని కొన్ని అంశాలకే పరిమితమైన అనేక ఒప్పందాల స్థానంలో ఐ.రా.స. పర్యవేక్షణలో సమగ్రమైన అంతర్జాతీయ అంతరిక్ష శిక్షాస్మృతి రూపొందాలి.

8. రోదసీ పరిరక్షణ, సక్రమ వినియోగం కోసం పై న్యాయసూత్రాలకు దేశాలన్నీ నిబద్ధమై ఉండేట్లు ఐ.రా.స. ద్వారా తీర్మానించబడి, అమలు విషయంలో ఈ శిక్షాస్మృతి అంతర్జాతీయ న్యాయస్థానం అధికార పరిధిలోకి తేవాలి.

ఒక వైపున 21వ శతాబ్దం గ్రహాంతరయానానికి తలుపులు తెరుస్తుంటే మరో వైపున ఒక దేశంలో పరిశ్రమల బాధ్యతా రాహిత్యంవల్ల పొరుగుదేశం కాలుష్యానికి గురియై నష్టపోతున్నది. ప్రకృతి వైపరీత్యాలకన్న అధికంగా, వైజ్ఞానిక ప్రగతి పేరిట, నేటి మానవుడు ఆత్మహత్యా సదృశమైన పోకడలతో భూగోళాన్ని బుగ్గిచేసే ప్రమాదం పొంచి ఉంది. ఈ తరుణంలో "ద్యౌః శాంతిః అంతరిక్షగ్ం శాంతిః పృథ్వీ శాంతిః" అన్న ఆర్ష ఋషుల ఆశయం తలపోసి, సమస్త మానవాళి వివేకంతో సమైక్యంగా వ్యవహరించి, భూమిని, ఆకాశాన్నీ కాపాడుకోగల్గితేనే తప్ప, ప్రళయం పర్యవసానంగా భవిష్యత్తు అంధకారమయం కావడం తథ్యం. తాను సాధించిన ప్రగతితో నేటి మానవుడు, భూలోకాన్ని బూడిద కుప్ప కాకుండా నివారించి, నందన వనంగా మార్చుకుంటూ, ఉజ్జ్వల భవిష్యత్తుకు రూపశిల్పి అవుతాడని ఆశిద్దాం.

......o0o



నీటి నెపం

చిత్రకారుడు : ఐ.జె. సన్యాసిరావు, శ్రీకాకుళం


**MOVED?**

Telugu Jyothi is sent on US Bulk Mail, which normally takes about 2-3 weeks before it reaches the addressee. **US Post Office do not redirect bulk mail.** When it is returned to us, it costs $0.50 each time. **Please send us your new address every time you move promptly.**

Effective Date:

Name:

New Address: Street:

City, State, Zip:

Phone & E-Mail:

Old Address: Street:

City, State, Zip:

Mail to: TFAS, C/O Radha Kasinadhuni, 6 David Street, Dover, NJ 07801. Your cooperation is well appreciated.

OFFICE HOURS BY APPOINTMENT

## SRINIVAS S. VASIREDDI, M.D.

***Diplomate American Board of Gastroenterology***

179 Main Street
Wood Bridge, New Jersey 07095
Tel: (732) 634-5442
Fax: (732) 634-5441

2080 Route 35
Holmdel, New Jersey, 07733
Tel: (732) 796-0025
Fax: (732) 796-0024

**Web:** http://www.MyDoctor.com/vasireddi

**ADMITTING and CONSULTATIVE Privileges at**

JFK, Bayshore, Raritan Bay Medical Center (Perth Amboy and Old Bridge), Rahway and Robert Wood Johnson University Hospitals.

## Dr. Bala Jonnalagadda, M.D., F.A.A.P

(Female Doctor)

**Experienced Board Certified Pediatrician**



***Friendly, Caring Service for Newborns, infants, Children, and Adolescents***

Services Include:

*Free Prenatal Consult* *Well Visits* *Immunizations* *Sick Visits*
*School Physicals* *Sports Physicals* *Travel Vaccines*

*DAY, EVENING, & SATURDAY APPOINTMENT AVAILABLE*
*WALK-INS WELCOME, 24-HOUR EMERGENCY COVERAGE*
*MOST INSURANCE PLANS/HMO/MEDICAID ACCEPTED*

**Location :** 330 Livingston Avenue, New Brunswick, NJ 08901
**Phone:** (732) 545-9878
**AMPLE PARKING AVAILABLE**

"నువ్వింకా కూర్చునే వున్నావేంరా! విస్సూ- లే!" అన్నాడు శీను జోళ్ళు తొడుక్కుంటూ.

"ఏం- నీ ముందు కోర్టులో ముద్దాయిలా నుంచోవాలా? నువ్వెంత మేజిస్ట్రేటువైతే మాత్రం- బావ అని పిలవడానికి నోరు రాదా? విస్సూ- అని పేరెట్టి పిలుస్తున్నావ్?" అని విసురుగా లేచి చేతిలో పేపరు మడతపెట్టేడు విశ్వనాథం.

"అఘోరించావులే! మనకేం కొత్తా! వదు!" ఇంతలోకి బామ్మగారు అటు వస్తూ "ఇంకా ఇక్కడే వున్నార్రా! అసుపత్రి కెళ్ళలేమా"? అన్నారు.

"ఇంతకీ- మన సెట్టికేమైంది బామ్మా!" అన్నాడు శీను.

"ఓరే! మేజిస్ట్రేటూ-నన్నడగరా నే చెప్తాను!" అన్నాడు విస్సు.

"ఏం-నువ్వు చూసేవా?"

"ఎందుకు చూడలేదూ- నువ్వు కట్టిస్తున్న డాబా ఎక్కి-చూస్తే అంతా కనిపిస్తూనే వుంది. ఈ రోజిలాంటిదేదో జరుగుతుందని ముందే అనుకున్నాను."

"అసలేం-జరిగిందో చెప్పురా నాయనా-చంపక!"

"వినండయితే. సెట్టి నిద్రలేచి ఎవరి ముఖం చూసేడోగానీ-చెంబు పట్టుకుని-బయటికిపోదామని-ఇలా. గుమ్మం దిగాడో-లేదో-అలా మన అవధాని కేదూ-యాయవారం బ్రాహ్మడూ....

"అవును-అవధానీ-ఏం చేసేడు!!"

"ఏం-చేసేదా-సెట్టికి ఎదురుగా వచ్చేడు"

"హూఁ వచ్చి సెట్టికి గుండె జబ్బు తెచ్చేడా ?"

"నా మొహంలా వుంది! వచ్చేడన్నాను గానీ- జబ్బు తెచ్చేడన్నానా! వచ్చాడే పో-ఆ-సెట్టి. ఆ-పళావ-లోపల్కిపోయి-కాళ్ళు కడుక్కుని- కాసేపు కూచుని మంచినీళ్ళు తాగి మళ్ళీ బయటికిపోతే బాగుండునా వుహుఁ ఏదో కొంపలంటుకుపోయినట్టు ముందుకేపోయేడు.

"అయితే అవధానేం చేసేడంటావూ ?"

"అవధానేం చేసేడా. హయ్యో నీ యిల్లు బంగారంగానూ ఇంకా అర్థమవలేదురా ఒంటి బ్రాహ్మడెదురైతే అపశకునం కాదూ ?"

"నీర్సంగా తల పట్టుకున్నాడు."అదా-అవునవును లే! తర్వాతేం జర్గింది?"

"వినుమరి! సెట్టి-మరి నాలుగడుగులు వేసేడో లేదో-నల్లపిల్లి-ఎదురయింది!"

"హమ్మో-నల్లపిల్లే!" అన్నారు బామ్మగారు బుగ్గలు నొక్కుకుంటూ.

"ఆఁ-ఆ-తర్వాత- వరసగా - మంగలి-మూనెతప్పెలాపట్టుకుని- తెలుకు లెంకన్న-బోడి సుబ్బమ్మా-ఇలా ఒకరి వెనక-ఒకరు పందేలు వేసుకున్నట్టు ఎదురయ్యేరు!"

"సెట్టి గుండె ధైర్యం మెచ్చుకోవాల్సిందే!" అంది బామ్మ.

"బోడి ధైర్యం! చూసేవుగా ఏమైందో. సరిగ్గా సెట్టి మనింటి ముందు నుంచి వెళ్తుండగా-కర్మగాలి నాకు అప్పుడే తుమ్మొచ్చింది. కొంప మునిగినట్టు - తపీమని తుమ్మేను!

# కోత-అడ్డు-పైకోత

ఎ.కమలం



"తపీ - మని తుమ్మేవా - తపీ-తపీమని రెండుసార్లు తుమ్మేవా?" అంది బామ్మ.

"ఒక్క- తుమ్మే బామ్మా!"

వింటున్న శీనుకి చిరాకెత్తిపోయింది. "ఇంతకీ- ఈ అపశకునాలవల్ల ఆస్పత్రి పాలయ్యే వుంటారు-అంతేనా- గుండెపోటు కాదంటారు అవునా-" అన్నాడు.

"మరేమనుకున్నావు ?!" నవ్వుతూ కళ్ళెగరేశాడు.

ఇంతలోకి ఈ మాటలు వింటూ వస్తున్న అవధాని- "ఏమండీ- విశ్వనాథం- గారూ మీ- తుమ్మేం- పనిచేసినట్టు లేదే- సెట్టి పిప్పళ్ళ బస్తాలా రిక్షాలో- తిరిగొస్తున్నాడు-అలా చూడండి!" అన్నాడు.

"అదే- చూస్తున్నానోయ్- అవధానీ-ఒక్క నా తుమ్ముకే ఎగిరి పోతాడనుకున్నాను అలాంటిది. నువ్వూ-పిల్లీ- తెలకలి-మంగలీ. బోడి సుబ్బమ్మా- ఆఁ-!" అని ఒక్కసారి ఆగి నోరు తెరచి వస్తున్న సెట్టిని ఆశ్చర్యంగా చూస్తూ- "ఆఁ! అదిరా అవధాని శకునన్ని-నల్లపిల్లి శకునం కోత! మంగలాడి శకునాన్ని-తెలకలాడి- శకునం అడ్డు. బోడి సుబ్బమ్మ శకునాన్ని- నా తుమ్ముపై కోత!! ఇహనేం - బ్రతకేక్కం చేస్తాడు సెట్టి!! ఇంతలోకి రిక్షా దగ్గరయింది. "ఏమోయ్- సెట్టీ-నా తుమ్మే-నిన్ను బ్రతికించింది. లేకపోతే ఈ పాటికి నిన్ను మోసేద్దురు! ఇకనేం భయం లేములే!"

"అట్నే - భయంలేదన్నారండి డాక్టర్ గారూ! పొద్దుటే - కాఫీ చుక్క యి నా తాకుండా తిరక్క- నీర్సం-అంతకన్నా ఏం-లేదన్నారండి. మం ఏం చేసేరు!" అన్నాడు సెట్టి.

"అలాగే-అంటార్లేవోయ్! శకునాల సంగతి వాళ్ళకేం తెల్సు! సాయంత్రమలా-మా యింటికి రా! విభూతి పెడ్తాను!" అని లేచి-" వస్తారా-మేజిస్ట్రేటు బామ్మర్దీ-త్వరగా ఇంటికి తగలడు పేకాట్లో కూచోక! సాయంత్రం భక్తులంతా వస్తారు! భజనుంది! తీర్థం-ప్రసాదం-పుచ్చుకుందువు గానీ-అర్థమైందా!" అంటూ అవధానితో కల్సి ఏ-బాటిల్ బాగుంటుందో-సాయంత్రానికి" అని ఆలోచిస్తూ వెళ్ళిపోయాడు విస్సూ.

# S. V. Tech Inc.

**SOFTWARE DEVELOPMENT & CONSULTING SERVICES**
**143-02 45 Avenue, Flushing, NY 11355-3536**
**Tel: (718) 886 4077 Fax: (718) 886-7007**
**E-mail: svt2001@aol.com**

- **Hiring Skilled & Experienced Software Consultants**
  with more than one year Project experience in:
  - Oracle/ SQL Server/ Solaris DBAs and NT Administrators.
  - C ++/ VC ++, Oracle, PB and VB.
  - Web Logic, Web Sphere, ATG Dynamo, and Cold Fusion.
  - Java, EJB, CORBA, Beans, and JSP Servelets.
  - XML, ASP, MTS, IIS, COM and DCOM.

- We also Conduct Review / Fresh up Classes for **Interview Preparation and Placement** in some of the Technologies above.
- Competitive compensation with broad range of benefits **Including in-house training and continuing education.**

- H 1B - Visa processing.
- H 1B transfers / conversion to H 1 B for the qualified.
- **Green card** processing for right candidates.
- Attractive referral fee.
- **Self-starters** may earn over 70% of the billing.

This is a two year-old growing company, established by Mr. Venkaiah Dama B.E. Hons., P.E., CLU, ChFC, Professional Engineer & Financial Consultant for over 30 years together with some highly qualified Software professionals in New York.

**Contact: 718-886-4077, e-mail: resume@svtechinc.com**

Looking for Part time Instructors.

# TELUGU FINE ARTS SOCIETY

(A TAX EXEMPT & NOT FOR PROFIT CORPORATION : CORP. NO: 0100217288)
6, Lake Shore Drive, Parsippany, 07054, Phone : (973) 335-7671

తెలుగు కళా సమితి

# MEMBERSHIP APPLICATION FORM

From________________To________________ (New/Renewal)
(Month/Year) (Month/Year)

MEMBER: ______________________ ______________________
(Dr./Mr./Mrs./Ms.) Last Name First Name

SPOUSE: ______________________ ______________________
(Dr./Mr./Mrs./Ms.) Last Name First Name

SPOUSE: ______________________ ______________________
(Dr./Mr./Mrs./Ms.) Maiden Last Name Maiden First Name

CHILDREN/ DATE OF BIRTH
______________________ ______________________
______________________ ______________________
______________________ ______________________

ADDRESS: ____________________________________________
Number Street Apt#

____________________________________________
City State/Zip code

PHONE: ______________________ ______________________
Home (Member) Office (Member)

______________________ ______________________
E-mail Office Phone (Spouse)

OCCUPATION: ______________________ ______________________
Member Spouse

I do not have any obligation to publish my name / spouse's name / children's names / children's ages / date of birth / address / phone number / e-mail / my occupation / spouse's occupation in TFAS annual directory.
(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE: ______________________ DATE: ______________________

*****************************************************************************************

MEMBERSHIP DUES: (        ) LIFE US $150 (        ) ANNUAL $35/YEAR
(CANADIAN MEMBERS ADD US $50 FOR LIFE AND US $10 FOR ANNUAL)

*****************************************************************************************

Please make check payable to Telugu Fine Arts Society and mail it along with duly completed application form to: TFAS, C/O Radha Kasinadhuni, 6, David Street, Dover, NJ 07801.

Children of members automatically become members of TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

# SUBRAHMANYAM GANTI
## M.D.,F.A.A.P

*Kind and Gentle Care for Your Child*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

*906 Oak Tree Road*
*Suite E*
*South Plainfield, NJ 07080*
**(908) 822-1181**

4.7 MILES OR 10 MINUTES DRIVE FROM
MIDDLESEX MALL, STELTON ROAD, PISCATAWAY
JUST MINUTES FROM JFK & MUHLENBERG HOSPITALS

*By Appointment Only*
*Weekends & Evenings Available*

*Most Insurances Accepted*

*Affiliated to JFK, Muhlenberg, St. Peters & Robert Wood Johnson Hospitals*

# సారస్వత సమూహం - నివేదిక

చిత్రభాను దయావీక్షణాల ఆశీస్సులతో మన సారస్వత సమూహం జూన్ 2,2002 నాడు శ్రీ చిట్టి శర్మ గారి ఆతిథ్యంలో సమావేశమయింది. వారి చిన్నారి పాపలిద్దరి "శుక్లాంబరధరం విష్ణుం" తో కార్యక్రమం మొదలయింది.

మొట్టమొదటిగా శ్రీమతి వేదవతి ప్రభాకర్‌గారి "యాకుందేందు" అన్న ప్రసిద్ధ సంస్కృతశ్లోక గానం జరిగింది. ఇండియానుండి చుట్టం చూపుగా వచ్చిన వీరు, శ్రీ రొద్దం ప్రభాకరరావుగారు (రిటైర్డు డి.ఐ.జి) "ప్రముఖాంధ్ర" సంపాదకులు శ్రీ గోటేటి రామారావుగారు సభకు మరింత శోభ చేకూర్చారు.

మన "ఆనవాయితీ" ప్రకారం శ్రీ మతి సుప్రభ తనకు సరస్వతీదేవి క్రొత్తగా ప్రసాదించిన వివిధ వృత్తాలు చదివారు. సారస్వతానికి కట్టుబడ్డ ఈ సభలలో సరస్వతీస్తోత్ర కవిత తప్పనిసరిగా ఈమె చేస్తూ ఉండటం గమనీయ విషయం. శ్రీమతి వైదేహీ శశిధర్ చక్కని భాషా సౌష్టవంతో, లావణ్యం గల పదబంధాలతో ఆకాశం, మంచుపూలు మొదలయిన కవితాసామగ్రిని ఉపయోగించి భావయుక్తమైన పఠనం చేశారు.

డా. కిడాంబి రఘునాథ్ "అనాలోచితం" అన్న శీర్షిక క్రింద గాఢాలోచితమైన వచన కవిత వినిపించారు. అదేపనిగా దేవాలయాలు కట్టడం దర్శించటం కన్న "నేనే అనే నిర్వచనాన్ని నాది అనే ప్రత్యయాన్నీ మనస్సులోంచి కటుక్కుమని త్రుంచి వేస్తే వస్తుందేమో జాతికి ఆనందం" అంటూ ముగించారు. ఈ ఊహ ఎంత శిష్టమయినదో అది పాటించడం అంత క్లిష్టం!

డా.కొచ్చెర్లకోట కృష్ణ రెండేండ్ల క్రింద అచార్య వి.వి.రామనాథం గారిని గూర్చి వ్రాసిన చక్కని వ్యాసం చదివారు. ఆనాడు "వ్యవధి" లేక పోయిందట! నేటికీ కాలదోషం పట్టని విషయం అని తోచి అతి సౌహార్ద్రంతో వినిపించారు. ఇతివృత్తం అలాఉంచి, వ్యాసంలోని భాష ప్రశంసనీయంగా ఉంది.

శ్రీ అప్పాజోస్యుల సత్యనారాయణగారు విశ్వనాథవారి "కల్పవృక్షము" నుండి సీతను గురించిన ఒక సీసం, శూర్పణఖను గూర్చిన ఒక సీసం చదివి వాటిలో గల "ధ్వని" సౌందర్యం విశదీకరించారు.

ఇలాంటిదే మరొక చక్కటి ఉపన్యాసం- సంక్షిప్తంగా గంభీరంగా వ్రాసుకు వచ్చి వినిపించారు మరొక శ్రీ సత్యనారాయణ (ఉపద్రష్ట) - నన్నయ కథన కౌశలం గూర్చి, శకుంతలోపాఖ్యానం తీసికొని విశ్లేషించారు.. ఈ సమూహ సభలలో ఒక ప్రత్యేకాంశంగా ఇలాంటి విమర్శ, విపులీకరణలకు సంబంధించిన వ్యాసం సాధ్యమవుతూ ఉంటే, ఎంతో ప్రశస్తంగా ఉంటుంది.

డా. జననీ కృష్ణ సంక్రాంతి గురించి పలుపలు దృక్పథాలలో ఎన్నో విషయాలు ముచ్చటించారు. డా. కలశపూడి శ్రీ నివాసరావు "రసిక్" గీతం ఒకటి చదివి విపులీకరించారు "కూనలమ్మ పదాలు".

శ్రీ అనంత సుధాకర్ తాను వ్రాసిన 'తాజా వేడిమి' గల కథ ఒకటి చదివారు. ఒక సగటు మనిషి జీవితం 'వర్చుయల్' ఎలా అవుతుంది అన్నది ఇతివృత్తం.

అధ్యక్షుడు ఆచార్య వేమూరి వేంకట రామనాథం తన ఇటీవలి "రామాయణ స్మృతులు" లోని "ఉపక్రమణిక" అధ్యాయంలోని పద్యాలు కొన్ని చదివి వినిపించారు. ఆ కావ్యశిల్పంలోని నూత్నతను సూక్ష్మంగా సూచించారు.

శ్రీ గోటేటి శ్రీ రామారావు గారు తాము ఇండియాలో చేస్తున్న సారస్వత వ్యాసంగం గురించి చెబుతూ , ఇక్కడ ఉన్న తెలుగు వారు తెలుగు మరిచి పోకుండా ప్రయత్నాలు చేస్తూ ఉండండి అని హెచ్చరించారు. ఆ సలహాలోని మౌలిక సత్యం హర్షిస్తూ, ఈ సమూహం వారు "ఈ సలహా తెలుగు నేలలోనే మరింత అవసరమండీ" అని మనవి చేశారు.

శ్రీ రొద్దం ప్రభాకరరావు గారు అతి క్లుప్త భాషణలో తమకున్న సారస్వత అభిమానమే కాక సన్నిహితకార్యదక్షతను కూడా సూచించే ఉపన్యాసం చేశారు. ఇండియాలో వారు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు చాలా ఉన్నాయి. మన సభ్యులు ఇండియా వెళ్ళినపుడు సంయుక్తంగా చేయదగిన పనులను గురించి తెలుగు సారస్వతసమితి వారు వారితో సంప్రదించవచ్చును.

ఆనాటి సమూహ సమావేశం ఎంతో హృద్యంగా ఉంది, చర్చలు ఇంకా జరిగేవే కాని నిర్దాక్షిణ్యవంతమైన గడియారం వెక్కిరించింది. శ్రీ చిట్టిశర్మ దంపతులకు తిరిగి కృతజ్ఞతలు, శుభాకాంక్షలు తెలుపుతూ సభ్యులు సూర్యుని చిరునవ్వు అధ్యాయంలోనే ఇళ్ళకు మళ్ళారు.






# మహన్యాసం - శ్రీ రుద్రార్చనం

- రాధిక శాస్త్రి, Orefield,PA

పరమశివుడు సర్వజ్ఞత్వ, సర్వేశ్వరత్వ, సర్వాత్మకత్వ, సర్వాంతర్యాది మహాలక్షణయుక్తుడు. అట్టి రుద్రునిగూర్చి జప,హోమ,అభిషేక, అర్చనముల గూర్చి కృష్ణయజుర్వేదము (తైత్తిరీయసంహిత) నందు చతుర్థకాండమున పంచమ, సప్తమ ప్రపాదకములు రుద్రప్రశ్నము (నమకచమకములు) అని ప్రత్యేకముగ కలవు. నమకమునకు చమకము శాంతిపాఠము. కావున నమక చమకములు కలిసి రుద్రాధ్యాయమని వ్యవహరింపబడుచున్నది.

"నారుద్రో రుద్రమర్చయేత్" అను ప్రమాణ వచనానుసారము భక్తుడు రుద్రుని అర్చించుటకు ముందు తాను రుద్రుడు కాక, రుద్రార్చనకు అర్హుడు కాదు. కావుననే (కల్ప) సూత్రకారులగు శ్రీ బోధాయన భగవానులు లోక కళ్యాణ దృష్టితో "మహన్యాస"మను రౌద్రీకరణ విధానమును ప్రసాదించెను. నాటినుండి మహన్యాసము శ్రీ రుద్రాభిషేకమునకు పూర్వాంగముగా ఏర్పడి భారతదేశమున ప్రసిద్ధమైనది.

శివభక్తాగ్రగణ్యుడగు రావణాసురునిచే రచింపబడిన "మహన్యాస కారికలు" కూడ కలవు. కాని పై చెప్పిన బోధాయనోక్తమే మన దేశమంతట వ్యాప్తిచెందినది.

మహన్యాసమనగా భక్తుడు శ్రీ రుద్ర జప,హోమ, అర్చనాభిషేకాదులు చేయుటకు, దానికి అధికారియగుటకు, తత్పూర్వము సర్వేశ్వరత్వాది మహిమలతో గూడిన రుద్రుని తనయందు విశిష్టముగ ఆరోపించుకొనుట- అనగా రౌద్రీకరణము.

ఏకాదశరుద్రులు, ద్వాదశాదిత్యులు, అష్టవసువులు- ఈవిధంగా వీరు గుంపులుగానుండు వారగుటచే వీరిని గణదేవతలందురు. ఏకాదశ రుర్ద్రాభిషేకం అనగా ఈ పదకొండు గురు రుద్రులగూర్చి చేయు అభిషేకవిధి.

రుద్ర: (అ.పుం.) - రోదాయతి శత్రూన్ అని వ్యుత్పత్తి. - శత్రువులను దు:ఖపెట్టువాడు అని అర్థం. "స్వయంరురోదేతివా"- ఒకానొకప్పుడు బ్రహ్మవలన జన్మమును పొందినవాడై దు:ఖించెనుగనుక రుద్రుడనబడెను. 'రుదం రోదనం ద్రావయతీతివా'- దు:ఖమును పోగొట్టువాడు.

మహన్యాసమహిమ :-

రుద్రాధ్యాయమునకు పూర్వాంగమైన మహన్యాసము గొప్పమహిమగలది. దాని అనుష్ఠించుటలో భక్తుడు పంచాంగన్యాసములందు వివిధమంత్రములు పఠించుచు, తన సర్వాంగములను తాకుచుండుటచేతను, రుద్రుని తన దేహాత్మలందు భావించి తనలో ప్రవేశపెట్టుటచేతను, తాను రుద్రుడయి రుద్రార్చనమునకు అధికారియగును.

మహన్యాసమందలి తృతీయన్యాసమున చెప్పబడిన షోడశాంగ రౌద్రీకరణమొనర్చుటచే, భక్తుడు సర్వపాపముల నుండి విముక్తిపొంది అపరాజితుడగును.

చతుర్థన్యాసమందలి "ఆత్మరక్ష" ను ఒనరించుటచే (తన ఆత్మయందు పరమాత్మను చేర్చుట) మహన్యాసానుష్ఠానమున భక్తుడు సర్వవిధముల రక్షణనొందును.

మహన్యాస పంచమాంగన్యాసమందు చెప్పబడిన శివసంకల్పసూక్త పఠనముచే తుదకు మోక్షమునొందును. అందలి అప్రతిరథసూక్త పారాయణము దేహమునకు వజ్రకవచము వంటిది. ఇట్లు మహన్యాసమహిమచే భక్తుడు ఇహపర సుఖములొందును.

పంచాంగరుద్ర మహన్యాస వివరణము:

శ్రీ శివపంచాక్షరీ మహామంత్రాది దేవతయగు శివుడు సర్వజ్ఞుడు, శుభకరుడు, సంసారదు:ఖ నివారణమొనరింపగల సుజ్ఞానమును ప్రసాదించు దయాసాగరుడు. తాను అట్టి శివునిగ అగుటకు భక్తుడు జప, హోమ అభిషేకాదులకు ముందు ఆచరింపవలసిన బోధాయనోక్తమగు రుద్ర మహన్యాసము పంచాగన్యాసములు కల్గియున్నది.

1. ప్రథమాంగన్యాసము శిఖాది అస్త్రాంతము ఏకత్రింశత్ అంగన్యాసము కలది.
2. ద్వితీయాంగన్యాసము మూర్ధాది పాదాంతము దశాంగన్యాసము కలది.
3. తృదీయాంగన్యాసము పాదాది మూర్ధాంతము పంచాంగన్యాసము కలది.
4. చతుర్థాంగన్యాసము గుహ్యాది మస్తకాంతము పంచాంగన్యాసము కలది.
5. పంచమాంగన్యాసము హృదయాది అస్త్రాంతము పంచాంగన్యాసము కలది.

ఇవి అయిదు కలవారు పంచాంగరుద్రులు. ఈ మహన్యాసమునకంతకు భగవాన్ బోధాయనులు చెప్పిన మహన్యాసఖండము ప్రమాణసూచిక. మహన్యాసానంతరం తన్ను రుద్రరూపునిగ ధ్యానించుచు చెప్పబడిన ఈ క్రింది ధ్యానశ్లోకములు మహన్యాసములోనివి.

శుద్ధస్ఫటిక సంగాశం త్రినేత్రం పంచవక్త్రకమ్
గంగాధరం దశభుజం సర్వాభరణభూషితమ్.
నీలగ్రీవం శశాంకాభం నాగ యజ్ఞోపవీతినమ్
వ్యాఘ్ర చర్మోత్తరీయం చ వరేణ్య ఇమభయప్రదం.
కమండల్వక్షసూత్రాద్వైరన్వితం శూలపాణినమ్
జ్వలంతం పింగలజటం శిఖాముద్యోతకారిణమ్.
అమృతేనాప్లుతం హృష్ట ముమాదేహార్థధారిణమ్
దివ్య సింహాసనాసీనం దివ్యభోగ సమన్వితం.
దిగ్దేవతాస్సమాయుక్తం సురాసుర నమస్కృతమ్
నిత్యం చ శాశ్వతం శుద్ధం ధ్రువమక్షయమవ్యయమ్.
సర్వవ్యాపిన మీశానం రుద్రం వైవిశ్వరూపిణమ్
ఏవం ధ్యాత్వా వ్రతం సమ్యక్ తతోయజన మారభేత్.

పైవిధంగ ధ్యానంచేసి రుద్రయజనమును (స్నానార్చనాభిషేకవిధిని) ప్రారంభించునది.

అభిషేకమున నాల్గు విధములు కలవు:

1. రుద్రము (రుద్రైకాదశిని):

"ఏకపాఠో నమస్తేస్య హ్యానువాక: పరస్య చ"

మొదట మహన్యాసము చేసి, రుద్ర ధ్యానావాహనములు చేసి, పదకొండు అనువాకములు గల నమకముతోను, చమకములోని మొదటి అనువాకము తోను రుద్రునికి అభిషేకము చేయునది. ఇది ఒక ఆవర్తము. ఇట్లు

పదకొండు ఆవర్తములు చేసినచో ఏకాదశరుద్రమగును. ఇందు పదకొండు మార్లు నమకము, ఒకమారు చమకము ఆవర్తమగును.

2. లఘురుద్రము:

"త్రైరేకాదశభీరుద్రై: లఘురుద్ర: ప్రకీర్తిత:"

పై విధములగు రుద్రములు పదకొండు ఏకదీక్షతో జరిపినచో, అది లఘురుద్రమగును. ఇందు 121 నమకముల, 11 చమకముల పఠనము జరుగును.

3. "ఏకాదశభిరేతైస్తు మహారుద్ర: ప్రకీర్తిత:"

పదకొండు లఘురుద్రములు ఒకేదీక్షతో జరిపినచో ఒక మహారుద్రమగును. ఇందు 1331 నమకముల, 121 చమకముల పఠనము జరుగును.

4. "ఏకాదశ మహారుద్రై రతిరుద్రో బుధై: స్మృత:"

పదకొండు మహా రుద్రములు ఏకదీక్షతో జరిపినచో ఒక అతిరుద్రమగును. ఇందు 14,141 నమకముల, 1331 చమకముల పఠనము జరుగును.

"సర్వోపనిషదాం సారోరుద్రాధ్యాయ:"

శ్రీ రుద్రాధ్యాయమునకు అమృతప్రదత్వము కలదు. జాబాలోపనిషత్తు నందు "కిం జప్యేనామృతత్వమశ్నుతే?" అని ప్రశ్నచేయగా, యాజ్ఞవల్క్యుడు "శతరుద్రీయేన" అనియు "ఏతైర్హవా అమృతోభవతి" శతరుద్రీయముతో హోమము చేసినచో అమృతత్త్వము కల్గుననియు సమాధానమిచ్చెను. అందువలన రుద్రాధ్యాయము ఇహపర సుఖములనొసగు సర్వశుభకరమగు మోక్షసాధనము.

(ఈ వ్యాసం వ్రాయుటకు ప్రేరణ కల్గించిన డా. అందవోలు హనుమంతరావు గారికి కృతజ్ఞతలు)

NIRMALA AKKAPEDDI, MD

*Board Certified Internist*

**540 Route 10 West**
**Randolph, NJ 07869**
**(973) 328-6870**

*Evening & Weekend Appointments Available*
*Most HMOs are Accepted*

*On Staff at*
**Morristown Memorial Hospital**

**OMEGA TRAVELS**

18 E. Harrison Place, Livingston, NJ 07039

Centrally located in New Jersey

Professional Service

**Plan your next trip with us!**

Best Fares

Call
**SHYLA**

TEL: (973) 992-0138 (973)-992-0143 FAX: (973)-992-5491
Email: Omegatravels@home.com Omegatravels@hotmail.com

**Visit: www.travelomega.com**
Call for emergency travel needs/passport service

With Best Compliments from THOGA VISWAM

# VISWAM FINANCIAL SERVICES

FINANCIAL STRATEGIES
FOR THE NEW MILLENIUM

**BUSINESS * EXECUTIVE**
**PROFESSIONAL * PERSONAL**

**COMPENSATION**
**BENEFIT**
**INVESTMENT**
**COLLEGE FUNDING**
**PRE-RETIREMENT**
**ESTATE**
**PLANNING**

826 INMAN AVE
EDISON, NJ 08820
Phone: (732) 396-4860, (732) 460-1335 Fax: (732) 396-9569
E-mail Address: thoga.viswam@nmfn.com
WEBSITE: www.nmfn.com/thogaviswam

Our ***Financial Services Team*** is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality **PROFESSIONAL, FINANCIAL, INVESTMENT, AND INSURANCE SERVICES.**
We are associated with the **NORTHWESTERN MUTUAL LIFE** and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

* Life Insurance
* Insured Savings/Investment Plans
* Disability Income Plan
* Estate/Second-to-die Plan
* Health Insurance Plan
* Long Term Care Plan
* Visitor's Medical Insurance

**RETIREMENT PLANS**

* IRA , SEP IRA, ROTH IRA
* Pension Plan
* Profit Sharing Plan
* 401(k) Plan

♦ Funding Options
Securities & CDs

**INVESTMENT PRODUCTS**

* Stocks, Bonds, Mutual Funds
* CDs, Money Market Funds
Zero Coupon Bonds

**ANNUITIES**

* Fixed & Variable
Annuities

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

# ఏటుకూరివారి మగువ మాంచాల

- సత్యవాడ (ఓగేటి) ఇందిరాదేవి, Hyderabad, AP

"నలగాముండట, గొల్పుదీర్చునపుడా నాగమ్మ వీరాంకము
ద్రలు సెక్కించెడువేళ మన్నెదొరలా స్థానంబులో(బైడి కా
న్కలు గుప్పించెడునాడు మ్రోగినవి భాండాగారముల్ పౌరుషో
జ్జ్వల వృత్త్యోచిత దానధర్మకలనా సౌజన్య ధన్యంబులై"

అని పలనాటి ప్రాభవమును వర్ణించినారు శ్రీ ఏటుకూరి వెంకట నరసయ్యగారు 'మగువ మాంచాల'లో, ఆ మహాకవి చిలికించిన హొయలు ఒలికించిన సొగసులనొండు రెండు పఠితలముందుంచుచున్నాను.

అసలు మాంచాలను మనమెరుగము కానీ ఈ 'మగువ మాంచాల' జగన్మోహనముగా దర్శనమిచ్చును. ఏటుకూరి వారు తీరుతీయములతో దిద్ది తీర్చిన ఆడపడుచు మరి. ప్రతి పద్యమును రసభావస్ఫోరకముగా ప్రతివ్యూహాయు చమత్కారమనోహరముగా తెలుగు పలుకుబడుల మధుర రవళులు నినదించుచు తెలుగు పౌరుష దీప్తి ధగధగలెగజిమ్ముచు 'మగువమాంచాల' మన ముందర నిలుచును.

ఆ మహాకవి ప్రతిభకు అంజలి ఘటించుచు మగువ మాంచాల కావ్యమును పరిచయము చేయదొరకుచున్నాను.

"అల్గు భూధవుని రాజ్యాంగ సంస్కరణకై
నాయందువట్టిన న్యాయపథము
కారుబొల్లనిఖురాగ్రక్షుణ్ణ భూముల
బాదన్నకెత్తిన బ్రహ్మరథము
పగర గుండెలు బదాలుబదలు గావించుచు
బాలుండు నెరపిన పౌరషమ్ము
పడుగడెల్ పల్లెనాడు పాలించియు
నాగమ్మ చూపిన నైపుణంబు
అప్పుడిప్పుడునున్ జరిత్రాత్మకములు
భావిజనరోష విస్మయా పాదకములు
కాని ఈ యాంధ్రవీరకథానకములు
ధారుణికినెల్ల గౌరవదాయకములు ॥

అని మొదలు పెట్టి ఆయన చేసిన ఆ భాషణములమోఘ పౌరుష స్ఫోరకములు

పలనాటిలో
పచ్చిబొడ్డూడనట్టి పాపలకు గూడ
వీర రసముగ్గుపెట్టని వారెలేర"ట
ఇంకను చూడుడు.

ఏనాడు చిందెనో యీ పౌరుషాగ్నిలో
రణదాహముడిపిన రక్తకణము
ఏనాడు మ్రోసెనో ఈనాగులేటిలో
భోరు భోరని యుద్ధ భేరి మ్రోత
ఏనాడు కూర్కెనో యీ నాపబండల
గుఱుపెట్టిమన్నీల గుండెకాయ
ఏనాడు త్రెంచిరో యీ పాటి రేవులో
పుట్టినల్లలు తాళిబొట్టుత్రాళ్ళు

ఆ భయానక ఘట్టమ్ములాలకించి
గుండెలన్ గుప్పిటంబట్టికొందురిపుడు
వారివెతలెల్ల గతలయి తారసిల్లె
శ్రీమదాంధ్ర ప్రజాభావ సీమలందు

అని ఆయా ఘట్టములను మధురరస పరీమళమ్ముల మేళవించి కనుల ముందుంచినారు శ్రీ ఏటుకూరివారు.

బాలచంద్రుడు రణమునకాయత్తుడగుచుండగా వియ్యపురాలైన రేఖాంబ భవనమునకేగినది అయితాంబ. అప్పుడు రేఖాంబ సుతిమెత్తని యెత్తి పొడుపులు, అయితాంబ జవాబులు తెలుగింటి వియ్యపురాళ్ళ మాటలకు అద్దము పట్టుచున్నవి.

మాంచాల అంతలో నగుచు వచ్చి
ముద్దు ముద్దుగ నత్తకు మ్రొక్కి నిలువగా నయితాంబ.
చెంప కళ్ళిలమర్చి యాశీర్వదించి
చిన్ని కోడలి చెక్కిళ్ళు చెణికి పుణికి"
"నా కొడుకు నీదగ్గరకు రాగలడు యుద్ధమునుండి యతనిని
నీవెటులైన మరల్పగావలెన్ - వచ్చిన వానిపై నుడుకు బాలొలి
కింపకుమమ్మ. కౌగిటన్ గ్రుచ్చుము గారవింపుమెగోరిన
నిమ్ము పండువంటి కొడుకే మగునోదరి తోచదెంతకున్

అని బ్రతిమలాడినది. వాపోయినది.
అపుడు మాంచాల అత్తగారితో నెట్లు మాటలాడినదో కనుడు

"వీరాంగనలకు సౌఖ్యము
వీర ప్రసవలకు శాంతివింటివె ? యెందున్"
బ్రహ్మనాయడె పలనాటి కృష్ణుండు
బాలుడెవడె. శత్రుఫల్గునుండు
తీర్పగలిగినంత తీర్పు రిర్వురుగూడి
వలవదుడుగుమన్న నిలువగలరె ?
కన్న నీవు తాళిగట్టించుకొన్ననే
గుండెఱాయి చేసి కూర్కకున్న(
బక్వదశకురాని పలనాటి స్వాతంత్ర్య
భానుడస్తమించు పట్టపగలె.
చెడుపంచ(ద్రొక్కు భర్తల
కెడబాసిన మందభాగ్యలేడువవచ్చున్
పుడమి తలక్రిందొనర్చెడు
కొడుకులగను తల్లులేల కుందగవలయున్"
మాంచాల యిట్లనగానయితాంబకంతరాత్మకలగి
"అమ్మవుగా బంగారపు
బొమ్మవుగా కొడుకు ననిక(బోనీకమ్మా !
సమ్మతిపడి నా కభయ
మ్మిమ్మని(గోడలిక( జిత్త మెరియవచించెన్.

అప్పుడు మాంచాల యాడిన మాటలకు కనుల నీరు తిరిగి తీరును.

నీ అడియాసగాకసలు నీ సుతుడేమిటి?
హస్తిమశకాంతరమే? వెలయాలికాలికా తీయని
పల్కులాహొయలు తీర్చిన దిద్దిన భార్యకబ్బునా ?
ఏడేండ్లనుండి సానిన్
గోడలిగా వ్యవహరించు కొను హృదయమ్మీ
నాడు నను(గోడలన్నన్
గోడిగమనుకొనెడివారి గుర్తింపదుగా ?
జాముర్రాత్రివేళ సబ్బాయిమేడకు(

**PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 20 YEARS**

# DR. VIJAYA RADHAKRISHNA MD. FAAP

**Board Certified Pediatrician and Associate Professor Of Pediatrics at UMDNJ, Chief of Pediatrics at MRMC**

**Actively teaching medical, PA students and Pediatric residents**

**Children with disorders including asthma, hyperactivity and attention deficits, childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offering online telephone advice during office hours. Also provide Free Prenatal pediatric counseling for expectant parents.**

*Dedicated & Experienced Associates*

**DR. RAVI CHENNAPRAGADA**
**&**
**DR. SUJATHA SHANKAR**

*Admission Privileges as Senior Pediatrician at Four Hospitals*

| | |
|---|---|
| **NEW BRUNSWICK:** | **RWJH AND ST PETER'S UNIVERSITY HOSPITALS** |
| **EDISON:** | **JOHN F KENNEDY MEDICAL CENTER** |
| **PLAINFIELD :** | **MUHLENBERG REGIONAL MEDICAL CENTER** |

*We Accept Over 20 Health Care Insurance Plans*
*Two Fully Modernized Offices with State of Art Diagnostic Equipment and Computers*

**155 Stelton Road**
**Piscataway, NJ 08854**
**(732) 752-8442**

**172 Summerhill Road, Suite # 4**
**East Brunswick NJ 08816**
**(732) 390 -7552**

*Monday - Saturday (Day and evening Hours), Separate waiting Room for sick and well care*
*Best of all we communicate in Indian languages*

బ్రియుడు వోవుటరసి పెద్దతడవు
సౌధజాలకమునఁ జైతన్య రహితనై
పాలువోకతుదకుఁ గూలిపోదు
కమ్మని జవ్వన మిమ్మెయి
వమ్మయిపోయినది వారవనితకతమునన్
తుమ్మెద వ్రాలకరాలెడు
గుమ్మడిపూవునైతి, బ్రేమకున్ బలియైతిన్
భోగమనుభవించు పుణ్యాత్మురాలది
చావనోచుకొన్న చాన నేను
పంపుడమ్మ బోధపఱచెదఁగాకున్న
బంతమాడి సహగమింతును'' --

ఎటువంటి సమాధానము చెప్పినది మాంచాల. కడుపులో చేయి పెట్టి కలచినట్లు గుండెలో బాకులు గ్రుచ్చినట్లు లేదా?

అచ్చ తెలుగు సోయగముల విరజిమ్మటలో కవిగారిదందెవేసిన చేయి. ఒక్కొక్కచోట కొన్ని తెలుగు మాటలు క్షణము నిదానించినగాని యర్థము కావు.

''అజపజ'' తెలియనన్ని తీపి తెలుగు తొనల రుచులూరించి గుబాళించు పండు పనసపండు శ్రీ ఏటుకూరి వారి ''మగువ మాంచాల.''

'చిరునవ్వి' మొదలైన ప్రయోగములు నెడనెడగానవచ్చును. కొన్ని ప్రయోగములు మనలను ముగ్ధులను చేయుచుండును. నోరుచేసుకొనియె, రోళ్ళున్ రోకళ్ళున్ తెగి..... రసభావ బంధురమైన ప్రతి పద్యము కప్రపుతావులు రువ్వు చుండును -

సుదీర్ఘ వినియోగానంతరము భర్త తనను చూడవచ్చునన్న వార్త తెలిసి గుబగుబలాడు మాంచాల యంతరంగమును గనుడు. ఇప్పట్టున ప్రతిపద్యము నుదాహరణ ప్రాయమేయైనను స్థలాభావము వలన జంకుచున్నాను -- మాంచాల బాలచంద్రుని గూర్చి యిట్లు తలచును.

విశ్వమోహన ! నన్నెట్లు వీడినావొ ?
చీడపుర్వును నెటుగవ గూడినావొ
అమృత ప్రదమని మృగతృష్ణ కరిగినావు
పరువు చెడిదప్పి దీఅక పఱచినావు
నేడు రాకున్న మర్నాడు రాడా ? యని
అనుదినమ్మాత్మ నూరార్చుకొంటి
అర్థాంగి నామాత్రమాలింపడా? యని
అనవరతమ్మాసలల్లుకొంటి
కులధర్మమిసుమంత గుర్తింపడా? యని
చుట్టుప్రక్కలఁ బాఱఁజూచుకొంటి
సబ్బాయి భుక్త శేషమ్మబ్బదా! యని
మెదలక గ్రుక్కిళ్ళు మ్రింగుకొంటి
మదన మోహన! నామాటె ? మఱచినావు
పనుగు చెడిపట్టి బయలెగఁ బ్రాకినావు
స్వర్గమైనది కానిమ్ము సానిగృహము
నరకమైనది పోనిమ్ము నా గృహమ్ము

''జీవితనాథ నేడుదయసేయవె నీ దొరసాని మేడకున్''

జగతిపైఁబుట్టి నిర్భాగ్య జన్మనైతి
భర్త మెచ్చుని పడతి సౌభాగ్యమేల
గండువారింటి పడుచునై గణుతికెక్కి
చెట్టపట్టితి శీలమ చిన్నవాని
ననుచు చెక్కిట చేయి చేర్చి యోచించు సమయమునందు బాలుడు వచ్చెనను పలుకులు మాంచాల చెవిన పడెను.

మాలిమి చిలకలతో మాటలాడి అంతట మాంచాల రెప రెప మదుగున కేగినది.

ఇంక బాల చంద్రునకేమి చెప్పుదుము
కన్నుల వెన్నెల గాచినట్లయ్యె
నందనవనములు నవ్వినట్లయ్యె
మెఱపుదీగలు చుట్టు పఱచినట్లయ్యె
కటిక చీకటులంత గ్రమ్మినట్లయ్యె
జిత్త మాకర్షించె శృంగారలక్ష్మి
భావముప్పొంగించె లావణ్యలహరి

భర్తను చూచి యెట్టకేలకు సిగ్గుతెరందెమల్చికొని తేటనీరుదెచ్చి దక్షిణ పాదమొకటే కడిగినదట మాంచాల -

అపుడు బాలచంద్రుడు ప్రశ్నించగా నామె సమాధానమును గనుడు.

మాంచాల సరికొత్త మర్యాదలేమి ?
గండువారాచారకాండ గాబోలు
పలనాటి వీరులు తెలియకన్నారె.
సానిసబ్బాయిదాచరణంబుగాద.
శీలమ్ము మున్నగు చిల్క బోదలకుఁ
బల్నాటి కథ ''లొంట'' బట్టించినావె ?
సానికి వీర రసమ్ముగ్గుపెట్టు
వీరుని భార్యకా నేరుపే లేద ?

అనుచు చాకచక్యముగ సబ్బాయి విషయమున భర్తనెత్తి పొడుచును మాంచాల.

మర్యాదలైన తరువాత ఏడు సంవత్సరాల తన గుండెకోతను పతికి నివేదించును.

''జీవితేశ్వరా ! జగదేక మోహనా ! మనోహరా !'' అని భర్తను సంబోధించి మురిసిపోవుచూనే తన క్షోభకిట్లద్దము పట్టును. అప్పుడు మాంచాల మానసముతో పాటు మన మానసము సైతము పెటిల్లున వ్రేలి వ్రీలెడును.

చూడుడు.

ప్రాణము వంటి భర్త పెరపంచలు ద్రొక్కిన భార్య చూచుచున్
బ్రాణముతోడ నిల్చి నిరపాయ పరిస్థితి నుల్లసిల్లునా ?'' అని అఙ్గాడును.

''పారపడకాత్మగాథ దలపోయుడు మీవలెనుప్పుపుల్సుతో
బెరిగిన దేహమేకద ? పవిత్ర తమంబగు నగ్ని సాక్షిగా
బరిణయ మాడినారుగద పాపమొ, పుణ్యమొ, మీ కవుగిటన్
గరగి తరింపఁజూచు కులకాంతనిటుల్ చిన చూపు జూతురా ?

''నన్నయినన్ దలంచి యిందదుగిడరాదొ ? ముద్దుకొఱకైనను మేల్పడరాదొ, మీకునై పొడిచిన ప్రొద్దుగాక వలపోసితి జన్మసుఖమ్ము రోసితిన్'' అనెడి మాంచాల పరిదీన మూర్తి మనకన్నులలో వ్రేలును గాదా ?

తరువాత తల్లి బోధ ప్రకారము పతిని చెంత జేరనీక ఆ మాటలీమాటలాడి ఆణిముత్తెముల దండ గూర్చుమని కొలికి పూస దాచి తెల్లవార్చినది పాపము --

కడకు ప్రాణ రమణుని సమరోన్ముఖునిగానాయత్తము చేయుచు మాంచాల ప్రణయ పౌరుషోక్తులిట్లు గుప్పించును.

''కావున ఖడ్గమూని రణగాథ లిఖింపుడు దానిలో భవ
త్సేవకురాలి శీలము నశింపదు మీ భుజశక్తియున్ వృథా
పోవదు వీరధర్మముడివోని మహాత్ములు దేశముక్తికై
జీవములాస సేయరిది శీలము వారిక చెల్లు నింతకున్
మీ జయలక్ష్మి కీ తెలుఁగు మేదిని దివ్యదఖండ వీర నీ

# IMMEDIATE
# CARE PSYCHIATRIC CENTER



## What is ICPC?

It is a psychatric outpatient facility, which provides immediate psychiatric treatment for children, adolescents, adults and geriatrics with psychiatric disorders. ICPC services are provided by expert psychiatrists who are ready to assist you promptly. Let us help you explore what is keeping you from enjoying life.

## Feel the difference!

Crisis stabilization.
We have a 24-hour answering service in the event of an emergency, Referral Services Our competent billing department can assist you with insurance reimbursement and payment schedules.
WE CARE!

Telephone: (973) 335-9909
Fax: (973) 335-9910

www.DrToPatient.com/DrSRao

## Services

CHILD, ADOLESCENT, ADULT, GERIATRIC
PSYCHIATRIC EVALUATION
&
PHARMACOLOGICAL MANAGEMENT

TREATMENTS/THERAPY

OBSESSIVE COMPULSIVE
MANIAC DEPRESSIVE (BIPOLAR)
PHOBIAS
PANIC DISORDERS
GENERALIZED ANXIETY
POST-TRAUMATIC
POSTPARTUM DEPRESSION
AFFECTIVE DISORDERS
ALZHEIMER/DEMENTIA

Srinivasa K. Rao M.D.,
Psychiatry
Immediate Care Psychiatric Center
24R Hill Road
Parsippany, NJ 07054

రాజనమిచ్చి తీరునిట రాచ బయళ్ళు సదా భవద్ధను
ష్పూజ లొనర్చి తీరునిటబుట్టిన లేత తృణమైననువ్ భవ
త్తేజము గ్రక్కి వీరునిది తెల్లమ బాదవంశవర్ధనా !
తెల తెల వేగిన వెలమ నాయకులు
విధి నిషేధము లిట్లు వీటి బుచ్చెదరె ?
అయితమ్మ కొడుకున కాంధ్ర వీరునకు
భండనమ్మను గుండె బెండైనదేమి ?
నాగమ్మ పేరన్ననాళ్ళూడెనేమి ?
నరసింగరాజన్న వెఱపుట్టె నేమి ?
తగరు గుఱ్ఱము కాలదవిలి రాదేమి ?
సామంతరాగోల సని చెడ్డదేమి ?
చెన్నుని దయ దప్పి చన్నదా ? యేమి ?
పలనాటి దుర్గతి తొలగదా యేమి ?
మామ జోస్యమ్మంతమన్నాయెనేమి ?
పరగండ భైరవుల్ పద్మనాయకులు
డెబ్బది వేగురు సిబ్బంది దొరలు
గుడికట్టి మొనకొనగూడి రారేమి ?
వచ్చుగాకిపుడు మీవంతు వచ్చినది.
ఊచకోతకు గాలముత్సహించినది
చచ్చినఁబలనాడు పచ్చలవీడు
బ్రతికినబలనాడు రతనాలవీడు
మార్కొన్నదుముదారు మన్నీల నెల్ల
బచ్చలపిడిబాకు బలిదీయవలయు
ఉక్కుదట్టీ ప్రక్కలుడుకెక్కవలయు
బంగారుబావుటా పడగెత్తవలయు
ఉన్నది పోదు లేకున్నది రాదు
వీరాధి వీరులు నీఱుగా లేదె.
మధుర జీవనులెంతమంది పోలేదు.
మనమెల్లరమునిల్తుమను మాటనిజమె,
క్షణములో ముసియించు చావేరికెఱుక
కర్మభూమికి ! దారకాణమియ్యదియె
కర్మ విహీనుండు గడెనిల్వలేడు
కర్మ భాజనుడొండె గడిదేఱగలడు"

మొదలైన పౌరుషోక్తులతో శిలమ సింహమును రెచ్చగొట్టి రణమునకు దూకించినది వీరపత్ని మాంచాల. సముదీర్ణ మణిమయ కర్ణికాధగద్ధగిత ముఖేందు మండల సుధా పరిపూత దిగంత కాంతియై గుఱ్ఱమునెక్కి భర్త వెనుకనే తను కూడ యుద్ధము కురికినదా మగువ.

తదుపరి నవమ ఖండమున నాయకురాలి వర్ణన చూడుడు.

రవిగ్రుంకలేని సామ్రాజ్యాన సత్కీర్తిఁ
గేలగీలించిన గేస్తురాలు
పలనాటి బంగారు భాండారములు ద్రవ్వి
సారె భూపుల కంపు దీరురాలు
నాయని ప్రక్కలో నాగుబామై మహా
మంత్రిగా నెగడిన మాన్యురాలు
కనుల జేగురు నిప్పుకలు రాల్చి వీరుల
వలస పంపిన బలవంతురాలు
పేరు చెప్పిన గురిజాల కోరులందు
జంటి బిడ్డైన పాల్దావ జంకుచుండు
నాయనా ! పేరు మాత్రమే నాగసాని
చేవ దేఱిన పలనాటి సీమరాణి.

నాయకురాలిని సీమరాణితో పోల్చినారు కవిగారు. బ్రహ్మనాయడు గాంధీగారివలె తోచును. వీర రస ప్రవాహమును వాకలు కట్టించు నాయకురాలి గర్జనలను గనుడు.

"మగవాడనని సారె తెగనీల్గు నాపను
గాటందదే పల్లెనాటి బిడ్డ
బరిద్రొక్కి పైకొను పగఱ గుండెలతోడ
వేటలాడదె పల్లెనాటి పడుచు
కఱకుఁగత్తులనూఱునెఱజోదుకండల
నమలి మ్రింగదె పల్లెనాటి పడతి
పడగెత్తి చెలరేగు పరిపంధి శిరములన్
గోటమీటదె ? పల్లెనాటి మగువ"

"వీరాంగనారక్తధారా స్రవంతిలో
జలకమాడినది జన్మభూమి
విపులాంధ్ర మేదినీ విజయ రంగమునందు
గజ్జెకట్టినది నా కర్మభూమి
విక్రమ స్ఫూర్తిత వీర గంధమ్ముచేఁ
బులకరించినది నా పుణ్యభూమి
విమలకీర్తి ప్రభావిభవాభిరామయై
తేజరిల్లినది నా దివ్యభూమి
పల్లెనాట జనించినది ప్రాణికోటి
నేను నిల్పిన కీర్తితో నెగడవలయు"

ఏమి నాగమ్మ వీరాలాపములు

ముద్దుకు ముద్దైన మోహన వ్యక్తియై మాంచాల బాలచంద్రుడను పేర నాగమ్మతో పోరు సలుపును. నిజము తెలిసిన నాగమ్మ ముక్కుమీద వ్రేలిడి" కడు వింతసుమా ! కలరూపు దక్కి మాంచాల రణమ్మొనర్చినది సాహసకృత్యముగాకిదేమగున్"

ఎంత చాకచక్యమెంతగోపన మెంత సాధువాద
మింత చతురగలదె సురిగిపోయితేల ? సంతలో
నీ దివ్యమూర్తి కంటికెంత ముద్దు గొలిపె ? భర్త చూచి
గుర్తు పట్టగలాడంచు మఱుగుపడితివెంత మన్నడమ్మ"

నా జాతి పరువు నిల్పిన
యోజస్విని కింక జన్మమున్నదె ? నీవే
పూజకుఁదగుదువో లోకమె
యోజించును ధన్యురాలవో మాంచాలా !
నినుబట్టి బాల చంద్రున
కును లోకఖ్యాతి ! గలగుఁ గొన్నాళ్ళకు నీ
నీ వొనరించిన సాహసములె
తెనుఁగుం గథలందుఁ దీరు తీయము లొలుకున్.

నీ ప్రతిభముందు నా నైపుణ్యము ధూపమునకైన రాదు" -- అని మాంచాల రణాగ్రకౌశలమునకు ఖడ్గ చాతురీ ఖేలనమునకు నాయకురాలు ముగ్ధురాలగుట మెచ్చదగును.

చివర బాలచంద్రుడు అనపోతు తనకై చేసిన ప్రాణత్యాగమును స్మరించుచు" నీ గతి దేశమునకు బలి కాఁగలిగిననాడె ముక్తి గులుగును నాకున్" అని గిలగిల లాడును

ఈ ప్రజాశక్తిలో రూపు మాసిన మహా విప్లవజ్వాల రవిల్చినాడ
ఈ భుజాక్రాంతిలో నెసఁగిన శౌర్యాగ్ని
దీధితులకు వన్నెఁదెచ్చినాడ
ఈ రక్తకణములో నెదిగిన స్వచ్ఛంద
బీజమ్ములకుఁబాదువెట్టినాడ
ఈ ఖడ్గధారలో నీఁదిన జయలక్ష్మి
పరిరంభ సౌఖ్యమ్ము వడసినాడ.

మన యశస్స్యందనములింకమాఱు లేక
రేవగలు లేడెవడ విహరింప గలవు
ధర్మముద్రలు వడు చక్రధారలందు
శాంతిభద్రత లెడపెడ జాలువాఱు"

ఖిన్నుడై చన్నవెల్మ బ్రహ్మన్నకన్నఁ
జెలగి చేసిన నాగమ్మె శ్రేష్ఠురాలు
ప్రాజ్ఞులైన "బదే పదే" భావిజనులు
పసిఁడి హారతులీమెకే పట్టగలరు"

అనుచు మాచెర్ల చెన్నుని మదిగదించి నాగులేట తను నివేదన మొనరించును బాలచంద్రుడు. అనపోతు కళేబరమును మోసికొని వచ్చి బాలుని కళేబరమున జేర్చినది ఆతని గుఱ్ఱము - వెన్వెంటనే రక్తసిక్తాంగియైన మాంచాల వచ్చి భర్త పై గుండె వ్రీలి వాలినది.

ఆ తరుణమున కవిగారి మాటలు తిలకించుడు
ఆ నదీ ప్రాంత రోదన ధ్వానములకు
మాఱుమ్రోఁగిన దపుడు దిఙ్మండలమ్ము
మగువ మాంచాల ప్రేమ సామ్రాజ్యమందు
స్వతను రక్తాభిషేకోత్సవమ్ము జరిగె --

ఇది మగువ మాంచాల సంగ్రహ కథనము. ఇట్టి కావ్యము లభించుటయే కష్టమగు స్థితి రాకూడదు -- ఇటువంటి రసవత్ఖండములు, రసవద్ఘట్టములు తెలుగువారి దురదృష్టము వలన మరుగున పడిపోకూడదు -- మగువ మాంచాల పునర్ముద్రణము ఆవశ్యకము.

అయినా మంచి పుస్తకాలు అందునా మంచి కావ్యాలు చదివే అలవాటు తెలుగు వాళ్ళకెప్పుడో నశించిపోయింది. చాలా కొద్ది మందికి మట్టుకే ఈ పిచ్చి, ఈ పాకులాట.

మళ్ళీ మంచిరోజుల వస్తాయేమోనని ఎదురుచూడ్డం ఒక్కటే మనం చేయగలిగింది.

**Matrimonials.................................. June'02 - July'02**

**Address for correspondence when the advertisers request to send to an address:** 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.

**New Procudures for Advertising in Matrimonials:**
For immediate family ( like brothers, sisters, daughters and sons) of members of of good standing TFAS the matrimonial ad appears 3 consecutive times free of charge. A written request is needed for continuation for another set of three issues. For others, the ad donation is $10 per insert per issue.

**Coding: 1st ltr: Male/Female; Next two digits : Year, Next two : Month of first ad. Next three: ID; Next digit: No. of times.**

**F01101373** Looking for a well-educated Telugu speaking Vaishanvite/Brahmin boy for 26 yr old girl, 5'5", Kaushika Gothram and pusuing Master's degree Information Systems in USA.. email: madhu_vinjamur@yahoo.com.

**M10101084** Correpspondence invited from professional women for a Telugu Brahmin attorney, 34, 5'8", US citizen, physically fit and handsome, working for a major law firm in New York City. email: banlak@aol.com

## హృదయం

కనురెప్పల పరదాలు మూస్తే
కనిపించునో సుందర హర్మ్యం
కల పానుపై పవళించిన
సుమధుర లలిత కోమల కుసుమం
రహదారిలో పూలు పరచినా
కందిపోయే సున్నిత హృదయం !!!

## జీవితం

నిశ్శబ్దంలోంచి పుట్టుకొచ్చే
అతిమదురమైన నాదం!!
నిరాశలోంచి పెల్లుబికే
అంతులేని ఆకాంక్ష!
పరాజయాల్ని సోపానాలుగా
చేసుకుని పైకి సాగే యోచన!
రాలిపడ్డ ఆకుల్లోంచి మొలకెత్తే
హరితమయవనంలా.... ఈ జీవితం

- సునీత, న్యూజెర్సీ

షెరిడాన్ గొప్ప ఆంగ్ల రచయితే గాక బ్రిటిష్ పార్లమెంటేరియన్. ఒకానొక వివాదాస్పద అంశాన్ని కూలంకషంగా విశ్లేషించిన మీదట, ప్రతిపక్ష సభ్యుడు అన్నాడు: 'గౌరవనీయ సభ్యుని బుఱ్ఱ పగలగొట్టి, మెదడు బయటకు లాగాలని ఉంది.'

ఏ మాత్రం ఆవేశ పడకుండా చిరునవ్వుతో సమాధానం చెప్పాడు షెరిడాన్: 'గౌరవనీయ సభ్యుని కోరిక ఎంతో సమంజసమైనది. తమ వద్ద లేనిది కావాలనుకోవడం సర్వసహజం.

- కె. ఆనందరావు, హైదరాబాద్.

సంఘసేవిక మిసెస్ మూర్తి ఎన్నికలలో పోటీ చేసి, విజయం సాధించి, కౌన్సిల్ మీటింగ్‌లో అలసిపోయి యింటికి వచ్చి, డ్రాయింగ్ రూం సోఫాలో కూలబడింది.

"ఇవ్వాళ చాలా హెవీ వర్క్ అనుకొంటాను. టైర్డ్‌నెస్ ముఖంలో కనిపిస్తోంది, డియర్" - అన్నాడు మిస్టర్ మూర్తి.

"ఇక నుంచి మేము స్వీప్ చేసేస్తాం" - అన్నదామె విజయోత్సాహంతో.

"వెరీగుడ్, స్వీపింగ్ డ్రాయింగ్, డైనింగ్ రూములతో ప్రారంభిస్తే సుఖం కదా, డియర్!"

- వి. పద్మనాభం, కర్నూలు



Sekhar Vemparala MBA, CFP, ChFC, CLU

# American Express Financial Advisors Inc.

Personal Financial Advice offered in the area of:

1. Estate Planning
2. Asset Management
3. Tax Management

Call today to arrange for a complimentary consultation to discuss your situation.
*Financial advice for changing times.*

**Sekhar Vemparala MBA, CFP, ChFC, CLU**
61 South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652

**(800) 437-8526**

AMERICAN EXPRESS®
FINANCIAL ADVISORS

# IN MEMORY OF SHANTHI SRIKONDA

June 11, 2001



I feel like it was just
yesterday that we met.
We both knew we would
be together for life.
We did not care what the
world thought of us,
And knew that we would
have a difficult road ahead.
Fifty Five years of life with
you went by in a minute.
No one can forget
your welcome smile,
Nor the way you welcomed
anyone whose folks were
as far away as our children
and made them feel at home.
You did not change your dress
or your manners, no matter
where you traveled throughout the world.
You had three beautiful children and tried your utmost
to raise them to be the best.



You loved your roses and jasmines
and they remind us of you
every time we walk into the garden.

<u>We all miss you so much!!!!</u>

*Your everloving husband*
*and childhood sweetheart, Satya,*
*and Shashi, Vijaya and Shanivi, Sanjay*
*and Alana, Susheel, Susan and Raina.*

**Shanthi Travel, Inc.**

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

Member
ASTA
American Society of Travel Agents